



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 08 అక్టోబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


## కోగటంలో రూ. 3.01 కోట్ల అభివృద్ధి
# పనులకు శంకుస్థాపన



- కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం
- చంద్రబాబు నాయకత్వంతోనే రాష్ట్రానికి దిశానిర్దేశం
- పల్లెల అభివృద్ధే లక్ష్యం - కోగటం పంచాయతీపై ప్రత్యేక శ్రద్ధ
- ముస్లింల కోసం ప్రత్యేకంగా షాదీఖానా, పంచాయతీకి మొదటిసారిగా పరిపాలన భవనం - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..

కమలాపురం మేజర్‌న్యూస్ : అభివృద్ధి పనులకు గట్టి బలం ఇస్తూ, కోగటం పంచాయతీలో మొత్తం రూ.301.80 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఎన్నడూ లేనంత అభివృద్ధి కోగటంలో జరుగుతోందని రూ. 166.80 లక్షలతో కోగటంలో సీసీ రోడ్ల నిర్మాణం, రూ. 32.00 ... వార్త 2వ పేజీలో

## భావితరాలకు ఆదర్శనీయులు..
# మహర్షి వాల్మీకి

- జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు
- బీసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీమహర్షి వాల్మీకి జయంత్యుత్సవం



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: భారతీయ ఇతిహాసాన్ని, మానవ సంబంధాలు, కుటుంబ విలువల సారాంశాన్ని అపురూపమైన రామాయణ గ్రంథంగా సమాజానికి అందించిన 'వాల్మీకి మహర్షి' భావి తరాలకు ఆదర్శనీయమని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. ఆశ్వీయుజ శుద్ధపౌర్ణమి అయిన ... వార్త 2వ పేజీలో




రిజర్వేషన్లో

## కడప మేయర్ పీఠం
# మహిళకే ఛాన్స్

- ఈనెల చివరిలోపు రిజర్వేషన్‌పై స్పష్టత
- రాష్ట్రస్థాయిలో మొదలైన కసరత్తు
- 2011 జనభా లెక్కలే ప్రామాణికం
- బలంగా అన్-రిజర్వుడు(జనరల్) వాదన

2 పేజీలో

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

వచ్చే 2026 స్థానిక సమరంలో కడప కార్పొరేషన్ మేయర్ పీఠం మహిళకు దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 16 కార్పొరేషన్లకు సంబంధించిన రిజర్వేషన్ పరిగణలోకి తీసుకుంటే కడప మహిళ(జనరల్)కు కేటాయించే అవకాశం ఎక్కువగా ఉంది. అయితే ఓసీ జనరల్(అన్ రిజర్వుడు)కు దక్కుతుందని కొన్ని సామాజిక వర్గాల కీలక నేతలు గట్టి నమ్మకంతో ఉన్నారు. రాష్ట్రస్థాయిలో రిజర్వేషన్‌కు ప్రక్రియకు సంబంధించిన కసరత్తు మొదలైంది. ఈనెల చివరిలోపు దీనికి సంబంధించి ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం బీసీ(జనరల్) కోటా కింద కడప మేయర్ స్థానం కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే వచ్చే ఎన్నికల్లో మేయర్ పీఠం కోసం వైసీపీ, టీడీపీలు హెూరాహెూరీ తలపడే అవకాశం ఉంది. వైసీపీ నుంచి ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంధ్రనాథ్ రెడ్డి కుటుంబం నుంచి పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. టీడీపీ నుంచి ప్రస్తుతానికి బలమైన పేర్లు తెరపైకి రాకున్నా ఇటీవల ఆపార్టీలో చేరిన వైసీపీ కార్పొరేటర్ సతీమణి పేరు వినిపిస్తోంది.

### బరిలో ఎవరో..

కడప కార్పొరేషన్ మేయర్ పీఠంపై వైసీపీ-టీడీపీలోచర్చ మొదలైంది. ఇటీవల రెండు పార్టీల మధ్య కార్పొరేషన్ వేదికగా సాగిన రచ్చతో మేయర్ స్థానం హాట్ సీట్‌గా మారింది. మహిళకు కేటాయిస్తే వైసీపీ నుంచి ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంధ్రనాథ్‌రెడ్డి కుటుంబం నుంచి పోటీ చేస్తారన్న చర్చ జరుగుతోంది. ఆమేరకు రవీంధ్రనాథ్‌రెడ్డి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది. జనరల్ అయితే ఆయనే బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక తెలుగుదేశం పార్టీనుంచి కొంత గందరగోళం సాగుతోంది. బలమైన మహిళా నేతలెవరు ఆ పార్టీలో కనిపించడం లేదు.



## మాజీ మేయర్ సురేష్‌బాబు కేసు
# మరోసారి వాయిదా

## ఉల్లి రైతులను ఆదుకోవడంలో
# కూటమి ప్రభుత్వం విఫలం

### వైస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రఘురామిరెడ్డి,



మైదుకూరు, మేజర్‌న్యూస్ : గిట్టుబాటు ధర కల్పించి ఉల్లి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘు రామిరెడ్డి మండిపడ్డారు. కడప జిల్లాలోని ఉల్లి రైతుల పట్ల కూటమి ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రోడ్ల మీద పారబోస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైదుకూరు మండలంలోని కృష్ణాపురం, కేశలింగాయపల్లి, తిప్పిరెడ్డిపల్లి గ్రామాలల్లో రైతులు పండించిన ఉల్లి ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి నీట మనగడంతో మంగళవారం ఆయన వెళ్లి ఉల్లి రైతులను పరామర్శించారు. రైతులను పరామర్శించి నీట ... వార్త 2వ పేజీలో

## తడిచిన ధాన్యంతో....
# రైతుల అగచాట్లు



### రంగు మారిన మొక్కజొన్నలు - ఎకరాకు రూ6వేలు నష్టం

రాజుపాళెం, మేజర్‌న్యూస్: పండించిన ధాన్యాన్ని ఇంటికి చేరేంతవరకు రైతులు అగచాట్లు పడాల్సి వస్తోంది వర్షానికి తడిచిన మొక్కజొన్నలు అరబెట్టేందుకు రైతులు కష్టపడుతున్నారు పంట నూర్పిల్లు జరిగాక నాలుగు రోజుల పాటు అరబెట్టేందుకు రోడ్డుపక్క మొక్కజొన్న ధాన్యాన్ని తరలించిన రైతులకు వర్షం దాటికి తడిసిపోయాయి టంగుటూరు నుంచి తొండలదిన్నె రాస్తా ... వార్త 2వ పేజీలో

## మొలకలచెరువు సాక్షిగా
# నారా కల్తీ మద్యం

ఎంపీ అవినాష్ రెడ్డి



3లో

## బాణసంచా విక్రయాలపై
# కఠినచర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



8లో

## కోగటంలో రూ. 3.01 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)




లక్షలతో గ్రామ పంచాయతీ పరిపాలన భవనం, రూ. 50.00 లక్షలతో ముస్లిం మైనార్టీల కోసం ప్రత్యేకంగా షాదీ ఖానా, రూ.31.00 లక్షలతో చిన్నపురెడ్డి పల్లెలో సీసీ రోడ్లు, రూ. 22.00 లక్షలతో కంచన్నగారి పల్లెలో సీసీ రోడ్లులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు, కోగటం పంచాయతీ అభివృద్ధి విషయంలో మా ప్రభుత్వం ఎంతో స్పష్టతతో ముందుకు వెళుతోంది. ఎప్పుడూ జరగని విధంగా రూ. 3 కోట్లకు పైగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశాం అన్నారు, గతంలో పంచాయతీకి భవనం లేకపోవడం దురదృష్టకరం, ఇప్పుడు రూ. 32 లక్షలతో నూతన పరిపాలన భవనం నిర్మాణం చేపట్టాం, అలాగే ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా షాదీ ఖానా నిర్మాణం చేపట్టటం అన్నారు, మేధావి అభివృద్ధి సృష్టికర్త చంద్రబాబు నాయుడు నాయకత్వం లోనే ఈ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతోందని ఆయనకు ఉన్న దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం వల్లే ఈ రోజు ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించే స్థాయికి వచ్చాం అన్నారు, ప్రజలు మా కూటమిపై పెరుగుతున్న నమ్మకం ఇదే విషయం రుజువు చేస్తోందని చెప్పారు, ప్రజలకు ఎప్పటికీ అండగా ఉంటామని, ఎటువంటి అవసరమున్న నేను మీకు ఎప్పుడు అండగా ఉంటానని తెలియపరిచారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కాలయాపన చేసి ప్రజలకు మాయ మాటలతో నమ్మకం కలిగించే ప్రయత్నం చేశాయి, కానీ మన కూటమి ప్రభుత్వం పదవి లోకి వచ్చినప్పటి నుంచి కేవలం మాటలు కాదు – చర్యలు తీసుకుంటోంది, కోగటంలో ఈ స్థాయిలో అభివృద్ధి జరగడం ఇదే మొదటిసారి అని అన్నారు, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి నూతన దిశ లభించింది, రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు నూతన ఊపు సంతరించుకున్నాయి అన్నారు, ప్రజలు ఇప్పుడు నిజమైన అభివృద్ధి ఎలా ఉండాలో చూసే స్థితికి వచ్చారు అని తెలిపారు, ప్రజలకు మేలు చేయడమే చంద్రబాబు లక్ష్యం, రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ స్థానంలో పెట్టడమే ఆయన ధ్యేయమన్నారు, ఈ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన స్థానికులు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎవరూ కోగటం పంచాయతీకి ఈ స్థాయిలో అభివృద్ధిని తీసుకురాలేదని, ఇప్పుడు కొత్త భవనం, రోడ్లు, షాదీ ఖానా ఇలా అన్నీ ఒకేసారి రావడం చాలా ఆనందంగా ఉందని, నిజంగా ఈ ప్రభుత్వంపై, చంద్రబాబుపై నమ్మకం మాకు ఉంది, అభివృద్ధి చేసి మరీ చూపిస్తున్నారని మా కోవటం గ్రామంలో అభివృద్ధి మరువలేనిదని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎల్లారెడ్డి, ప్రతాప్ రెడ్డి , మహబూబ్ బాషా, బడే సాబ్, మరియు ప్రభుత్వ అధికారులు, ఎంపీడీవో గౌస్ బాష, డిప్యూటీ ఎంపీడీవో కేజియా, పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది, మరియు, మార్కెట్ యార్డ్ ,చైర్మన్ రాఘవరెడ్డి, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్, జంపాల నరసింహారెడ్డి, కంకర సుబ్బారెడ్డి, వాసుదేవా రెడ్డి, పీవీ సుబ్బారెడ్డి, గండి నారాయణ, దాది రామయ్య, కొండాయపల్లి మహేశ్వర్ రెడ్డి, మస్తానయ్య, దివాకర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు పుత్తా ఎల్లారెడ్డి, ఎర్రబల్లి సుబ్బారెడ్డి, ముస్లిం పెద్దలు, స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తడిచిన ధాన్యంతో రైతుల అగచాట్లు

(మొదటి పేజీ తరువాయి)

అయ్యవారిపల్లె రోడ్డులో నూర్పిల్లుజరిగిన మొక్కజొన్నలను ఆరబెట్టుకున్నారు సోమవారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో కురిసిన పెద్దపాటి వర్షానికి మొక్కజొన్నలు పూర్తిగా తడిసిపోయాయి ఆ మొక్కజొన్నలు తడవకుండా పట్టలు కప్పుకునేందుకు వీలుకాని పరిస్థితి ఏర్పడింది ఆ వర్షం తాకిడి గాలికి రైతులు అవస్థలు పడ్డారు ఆ తడిచిన ధాన్యాన్ని మంగళవారం రోడ్డుపై ఆరబెట్టెందుకురైతులు కష్టపడుతూ కనిపించారు కూలూరు కొట్టాల టంగుటూరు గ్రామాల్లో విస్తారంగా మొక్కజొన్న పంట సాగు అయింది టంగుటూరు గ్రామానికి చెందిన కొంతమంది రైతుల పొలాలు దువ్వూరు మండలంలోని కానగూడురు జిల్లెల్ల భాకరాపల్లె గ్రామాల్లో ఉన్నాయిఅక్కడమరికొంతమంది రైతులు భూములు కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంటను సాగు చేశారు సుమారుగా 500 ఎకరాలకు పైబడి మొక్కజొన్న సాగులో ఉంది ఇప్పటికే 70 శాతం పంట నూర్పిల్లు జరిగాయి వర్షానికి తడిచిన మొక్క జొన్నలమూతుల వద్ద నల్లగా మారడంతో ఎకరాకు రూ.6 వేలు నష్టం వస్తుందని రైతులు వాపోతున్నారు ఎకరాకు 20 నుంచి 25 క్వింటాళ్ల వరకు మొక్కజొన్నలు దిగుబడులు వచ్చాయి ఆ ప్రకారం చూస్తే నాణ్యమైన మొక్కజొన్నలు క్వింటాల్ రూ 2100 వేలు ఉండగా తడిసిన మొక్కజొన్నలు క్వింటాల్ 1700 వందలకు ధర పలుకుతోంది నంద్యాల ఆళ్లగడ్డ చాగలమర్రి ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు ఈ మొక్కజొన్నలను కొనుగోలు చేస్తారు వాటిని నిల్వ ఉంచుకునేందుకు రైతులకు సరైన వసతులు లేకపోవడంతో వచ్చిన ధరకు మొక్కజొన్నలను అమ్ముకోవాల్సి వస్తోంది గత ఐదారు ఏళ్లుగా ఈ ప్రాంతంలో మొక్కజొన్న సాగుపై రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు తీరా పంట చేతికి వచ్చాక మొక్కజొన్నలు తడిచిపోవడంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఎదురవుతుంది తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయడం లేదా నష్టపరిహారం అందేలా చూడాలని మొక్కజొన్న రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మేయర్ పీఠం మహిళకే ఛాన్స్?

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థల ఎన్నికలు కూతవేటు దూరంలో కనిపిస్తుండటంతో కడప కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని తెలుగుదేశం – వైసీపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఎంతో కీలకమైన కార్పొరేషన్‌ను దక్కించుకునేందుకు రెండు పార్టీలు అప్పుడే పావులు కదుపుతున్నాయి. ఇటీవల కడప కార్పొరేషన్ వేదిక గా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సీటు హాట్‌గా మారింది. వచ్చే రిజర్వేషన్‌ను అనుకూలంగా మార్చుకుని మేయర్ అభ్యర్థిని ఎంపిక చేయాలని ఆయా పార్టీలు భావిస్తున్నాయి. 2004లో మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ అయిన తరువాత 2005లో జరిగిన తొలి ఎన్నికల్లో కడప కార్పొరేషన్ పీఠం అన్‌రిజర్వుడు కింద జనరల్‌కు కేటాయించారు. దీంతో కాంగ్రెస్ నుంచి పి.రవీంధ్రనాథ్ రెడ్డి మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆ తరువాత కడప కార్పొరేషన్ చైర్మన్ గిరిని బీసీ (జనరల్)కు కేటాయించారు. దీంతో 2014లో, 2021లో కూడా కె.సురేష్‌బాబు వైసీపీ నుంచి మేయర్‌గా ఎన్నికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 కార్పొరేషన్లకు తీసుకున్న రిజర్వేషన్ల క్రమంలో కడప బీసీకి దక్కింది. అయితే గడువు కంటే మూడు నెలల ముందుగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో 2026 జనవరిలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు మున్సిపల్ అడ్మినిస్టేషన్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవలే మున్సిపాలిటీల్లో వార్డుల పెంపు, రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో కడప కార్పొరేషన్ రిజర్వేషన్‌పై చర్చ మొదలైంది. రిజర్వేషన్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ, జనరల్.. ఇలా ఎవరికి కడప కార్పొరేషన్ పీఠం దక్కుతుంది అసక్తి నెలకొంది. మేయర్ పీఠంకు సంబంధించి రిజర్వేషన్ రాష్ట్ర స్థాయిలో జనభా నిష్పత్తిలో దక్కే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 2011 జనభా లెక్కలనే ప్రస్తుతం రిజర్వేషన్ల పరిగణలోకి తీసుకుంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా 16 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి గత ఎన్నికల రిజర్వేషన్లను పరిశీలిస్తే ఎస్టీ(జనరల్)–1, ఎస్సీ జనరల్ –1, ఎస్సీ మహిళ–1, బీసీ జనరల్–3, బీసీ మహిళకు–2, మహిళ జనరల్–5, అన్‌రిజర్వుడు కింద 3 కేటాయించారు. ఇందులో కడప మేయర్ పీఠం కూడా బీసీ జనరల్‌కు దక్కింది. వచ్చే ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ కేటగిరి ఖచ్చితంగా మారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మహిళకు దక్కుతుందని సమాచారం. గత ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ పొందిన కాకినాడ, మచిలీపట్నం, ఏలూరు, విజయవాడ, తిరుపతి కార్పొరేషన్ తరువాత మహిళా ఓటర్లు కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నట్లు అధికార వర్గాలు ధృవీకరిస్తున్నాయి. ఆ క్రమంలో తీసుకున్నా కడప పీఠం మహిళలకు దక్కే ఛాన్సు ఉంది. అయితే కొన్ని సామాజిక వర్గాల నేతలు మాత్రం ఎన్‌రిజర్వుడు కింద జనరల్‌కు దక్కుతుందని గట్టి నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది.

### బరిలో ఎవరో..

కడప కార్పొరేషన్ రిజర్వేషన్ తరువాతే ఎన్నికల బరిలో ఎవరుంటారు?.. మేయర్ పీటం అభ్యర్థి ఎవరు అనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే కార్పొరేషన్ పాలకపక్షం వైసీపీ – అధికార టీడీపీలో మేయర్ పీఠంపై చర్చ మొదలైంది. ఇటీవల రెండు పార్టీల మధ్య కార్పొరేషన్ వేదికగా సాగిన రచ్చతో మేయర్ స్థానం హాట్ సీట్‌గా మారింది. మహిళకు కేటాయిస్తే వైసీపీ నుంచి ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంధ్రనాథ్‌రెడ్డి కుటుంబం నుంచి పోటీ చేస్తారన్న చర్చ జరుగుతోంది. ఆమేరకు రవీంధ్రనాథ్‌రెడ్డి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది. జనరల్ అయితే ఆయనే బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక తెలుగుదేశం పార్టీనుంచి కొంత గందరగోళం సాగుతోంది. బలమైన మహిళా నేతలెవరు ఆ పార్టీలో కనిపించడం లేదు. ఇటీవల తెలుగుదేశంలో చేరిన వైసీపీ కార్పొరేటర్ సతీమణి పేరు తెరపైకి వచ్చింది. అదే మహిళకు కాకుండా జనరల్‌కు కేటాయిస్తే బలిజ సామాజిక వర్గం నేతలు తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు మైనార్టీ నేతలు కూడా తమకు అవకాశం కల్పించాలని వాదిస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ ఈ నెల చివరిలోపు కడప మేయర్ పీఠం ఎవరికి కేటాయిస్తారు అనే దానిపై కొంత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### సురేష్‌బాబు కేసు మరోరెండు వారాలు వాయిదా..

తనను ప్రభుత్వం మేయర్ పీఠం నుంచి అన్యాయంగా తొలగించిందని ఆరో పిస్తూ కడప నగరపాలక సంస్థ మాజీ మేయర్ సురేష్‌బాబు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణను ఈనెల 7న మంగళవారం కొనసాగింది. అయితే హైకోర్టు ఈకేసును మరో రెండు వారాల వాయిదా వేసినట్లు సమాచారం. ప్రస్తుతం డిప్యూటీ మేయర్ ఇంఛార్జి మేయర్‌గా కొనసాగుతున్నారు.

## భావితరాలకు ఆదర్శనీయులు మహర్షి వాల్మీకి

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం. కడప కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో జిల్లా బీసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాజిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడుతోపాటు రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ యాదవ్, ఎస్డీసి వెంకటపతి, జిల్లా బీసీ కార్పో రేషన్ ఈడి జయసింహ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అంజల హాజరయ్యారు. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ.. భారతీయ చరిత్రలో సంస్కృత భాషలో పద్యాల రచన రామాయణంతోనే మొదలయ్యిందని.. ఆ ఘనత ఒక్క వాల్మీకి మహర్షికే దక్కుతుందన్నారు. సంస్కృతంలో పద్యాలు రాసిన తొలికవి కూడా.. ఆ మహానేయులేనన్నారు. వాల్మీకి చరితం గురించి డిఆర్వో వివరిస్తూ పూర్వం ప్రచేతస అనే ఋషికీ జన్మించిన వాల్మీకి మహర్షి అసలు పేరు. రత్నాకరుడు చిన్నతనంలో ఆడుకునేందుకు అడవిలోకి వెళ్లి.. తప్పిపోయారన్నారు. అదే సమయంలో వేటకు వచ్చిన ఒక బోయ (వేటగాడు) వాడు.. రత్నాకరుడిని అక్కున చేర్చుకుని పెంచారు. ఈ నేపథ్యంలో కుటుంబ జీవనం కోసం వేట వృత్తిని చేపట్టడం జరిగిందన్నారు. ఒకానొక సందర్భంలో "తాను చేసే కిరాతక వృత్తిలో పాపాన్ని మీరు కుడా పాలు పంచుకుంటారా" అని తన కుటుంబ సభ్యులను అడిగినప్పుడు. ఏ ఒక్కరూ అంగీకరించలేదు. ఆ మరుక్ష ణమే రత్నాకరుడు పరివర్తన చెంది తాను మాత్రమే ఎందుకు ఈ కిరాతక వృత్తిధర్మంతో పాపాన్ని ఒడికట్టుకోవాలి అనే ఆలోచనతో శ్రీరామ జపాన్ని జపిస్తూ... కొన్నేళ్ల పాటు అకుంఠిత దీక్షతో.. తపస్సు చేశారు. మానవీయ సంబంధాలు, కుటుం బ వ్యవస్థకు సంబంధించి అద్భుతమైన నిర్వచనాన్ని.. రామాయణ మహా గ్రంథం ద్వారా చాటి చెప్పిన ఆదర్శప్రాయులు వాల్మీకి మహర్షి అన్నారు. రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. అకుంఠిత దీక్ష, పట్టుదల, ఏకాగ్రతకు నిలువెత్తు నిదర్శనం వాల్మీకి మహర్షి అన్నారు. ఆయన జీవిత చరిత్ర భావితరాలకు ఆదర్శనీయమన్నారు. వేలాది సంవత్సరాల క్రితం ఆయన రచించిన రామాయణ మహా గ్రంథాన్ని యావత్ మానవాళికి ఆదర్శవంతంగా నిలిచిందని, సమాజానికి చక్కటి విలువలతో కూడిన సందేశాన్ని అందించిన మహాఋషి మహర్షి వాల్మీకి అని ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో వాల్మీకి జయంత్యుత్సవాలను నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు వక్తలు రామాయణ ప్రాశస్త్యం, వాల్మీకి పురాణం, సమాజంలో వాల్మీకి వర్గాల పరిస్థితులు, రిజర్వేషన్ మొదలైన అంశాలను ప్రస్తావించారు.

## ఉల్లి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

మునిగిన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పడుతున్న కష్టాలపై కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఈ ప్రభుత్వంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఉల్లికి 12వందల రూపాయల గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పినా, ఏ ఒక్క రైతు వద్ద కూడా ఉల్లిని 12వందలకు కొనుగోలు చేయలేదన్నారు. హెక్టార్‌కు రూ.50 వేలు పరిహారం ప్రకటించారని, అది ప్రకటనకే పరిమితమని ఆచరణకు సూన్యమన్నారు.గత ప్రభుత్వంలో ప్రతి రైతుకు ఇన్పుట్ సబ్సిడీ అందించి మార్కఫెడ్ ద్వారా 2వేల 5వందలు రూపాయలు ఉన్న ఉల్లిని 5వేల రూపాయలకు కొని రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే ఉల్లి రైతులు పండించిన పంటను మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం చెప్పిన 12వందల రూపాయలకు కొని రైతులను ఆదుకోకపోతే త్వరలోనే రైతుల సమక్షంలో కడప కలెక్టర్ కార్యాలయం గేట్ దగ్గర రైతులు పండించిన ఉల్లిని ట్రాక్టర్ల ద్వారా తరలించి రోడ్డు మీద పడేసి రైతుల సమక్షంలో ఆందోళన చేయడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని



హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాధారులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఊటుకూరు రఘురామిరెడ్డి,చాపాడు మండల అధ్యక్షులు తెనిదేల లక్షుమయ్య, పట్టణ అధ్యక్షులు కె.సి.లింగన్న, మూలే భరత్ కుమార్ రెడ్డి,నరసింహ రెడ్డి, రఘురామయ్య, సర్పంచ్ బండి నాగేంద్ర ప్రసాద్,కె. వీరారెడ్డి, ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి,సన్న శ్రీనివాసులు, కిరణ్మయి, కొత్తపల్లి సర్పంచ్ నాగిరెడ్డి, ఖాజీపేట రాఘవరెడ్డి తదితర వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెరటి కోళ్లలో కొక్కెర తెగలు వ్యాధి నివారణ కొరకు లసోట వ్యాక్సిన్..!

### పశు వైద్యాధికారి పవన్ కుమార్




**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ మండలంలోని తిరువెంగళపురం పశు వైద్యశాల వారి ఆధ్వర్యంలో మంగళవారం పెరటి కోళ్లలో కొక్కెర తెగులు వ్యాధి నివరణలో భాగంగా లసోట వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది తిరు వెంగళాపురం పశు వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ నాటు కోడి పిల్లలలో ఒక రోజు నుండి ఏడు రోజుల వరకు పిల్లలలో కంటిలో, వలక్కల్లో ఒక చుక్క వేయడం ద్వారా కోళ్లల్లో కొక్కెరాకొత్తగాలను నివారించవచ్చని గ్రామస్తులకు తెలియజేశారు. తిరువెంగళపురం పశు వైద్యశాలందు ప్రతి గురువారం కోడి పిల్లలకు వ్యాక్సిన్ నివారణ టీకాలు వేస్తామని ఈ అవకాశాన్ని గ్రామస్తుల ప్రతి ఒక్కరు వినియో గించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరువెంగళపురం పశు వైద్యాధికారి పవన్‌కుమార్, సహాయకుడు వెంకటగిరి, గోపాల మిత్ర నర్సింహులు తదుపరులు పాల్గొన్నారు.

# నూతన చర్చినిర్మాణంలో అందరి సహాయ సహకారాలు అందించాలి.!

### కడప డయాసిస్ బిషప్ డాక్టర్ సగినాల పాల్ ప్రకాష్



**బద్వేల్ (కాశినాయన) మేజర్‌న్యూస్ :** కడపజిల్లా కాశి నాయన మండలం లోని అమగం పల్లి విచారణ పెద్దచర్చి శిథిలా వస్థకు చేరుకోవడంతో, దానిస్థా నంలో నూతన చర్చి నిర్మాణం చేప ట్టేందుకువిచారణ పరిధిలోని అన్నిగ్రామాల ప్రజలు, గ్రామ పెద్ద లు, యువతి, యువకులు, దాతల సహాయసహకారాలు కావాలని కడప డయాసిస్ బిషప్ డాక్టర్ సగి నాల పాల్ ప్రకాష్ పిలుపునిచ్చారు.అమగంపల్లిలో గురునిలయం నూత్నీ కరణ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బిషప్ కువిచారణ గురువులు సగిలి థామస్ జూనియర్ ఆధ్వర్యంలో ప్రజలు భారీగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేను అమగం పల్లి విచారణలోని పలుగు రాళ్లపల్లి గ్రామంలో పుట్టిపెరిగి ఇక్క దేభద్రమైన అభ్యంగణంతీసుకొన్నాన్నారు. అమగంపల్లి విచారణ పవిత్రమైన ప్రాంతమని, ఇక్కడ పనిచేసిన గురువులు పోప్ కార్డినల్, బిషప్‌లుగా వెళ్లారని, అదే కోవలో ఇక్కడ నుండి నేను బిషప్‌గా వచ్చానన్నారు. అమగంపల్లి విచారణఅభివృద్ధి కోసం దయనమిక్ గురువుథామస్‌ను నియమించడం జరిగింది ఆయనకు అందరి సహకారం అందించాలని, వారి ద్వారా విచారణ అభివృద్ధి చేస్తామ న్నారు .నూతన చర్చి నిర్మాణం త్వరలో మొదలుపెట్టడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో కడపడయాసిస్ వికార్ జనరల్ ఎం.డి.ప్రసాద్ రావు, ఛాన్సలర్ ఆరో గ్యరాజ్, కోశాధికారి సురేష్, గురువులు సగిలి థామస్, విజయరావు, ప్రభు, గ్రామపెద్దలు, ప్రజలు, యువకులు, ఉపదేశిలు తదిత రులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థినికి గోల్డ్ మెడల్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడపలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ విద్యార్థిని అంకాల శైలజ (ఎం.కామ్ 2022–24 బ్యాచ్) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకు న్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ గారు ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థిని ప్రతిభను అభినందించారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ శ్రీ బయ్యపురెడ్డి గారు కూడా సంతోషం వ్యక్తం చేసి, అంకాల శైలజకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం

### నాకు ఎలాంటి కాంట్రాక్ట్ పనులు ఎవరూ ఇవ్వలేదు

### డబ్బులు తీసుకున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరిన జనసేన మండల నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** నాకు 5 లక్షల రోడ్డు కాంట్రాక్టు ఇస్తే దాన్ని 50 వేల రూపాయలకు అమ్ము కున్నానని టిడిపి నాయకులు, కార్య కర్తలు ప్రచారం చేయడం బాధాక రం అని పోరుమామిళ్ల మండల జనసేన నేత లక్ష్మయ్య పట్టణం లోని గాంధీ బొమ్మ సర్కిల్‌లో ఆవే దన వ్యక్తం చేశారు. ప్రజల కోసం, మండల అభివృద్ధి కోసం, సమస్యల పై నేను పోరాటం చేస్తూ ఉంటే ఓర్వలేక నాపై నిందలు వేయడం సరికాదన్నారు. నేను ఈరోజు వరకు ఎవరి దగ్గర నుంచి ఎలాంటి కాంట్రాక్టు పనులు తీసుకోలేదని, అడగలేదని, ఎవరు కూడా నాకు ఎలాంటి వర్క్ ఇవ్వలేదని అన్నారు. సమస్యలు ఎత్తి చూపినందుకు నాపై ఏదోఒకటి మాట్లాడి బురద చల్లాలి కాబట్టి ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాపై ఆరోపణలు చేసిన వారు నిరూపించాలన్నారు. నాకు రోడ్డు వర్క్ ఇచ్చినట్లు దాన్ని నేను 50 వేలకు అమ్ముకొన్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు గాని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో గాని ఎలాంటి కాంట్రాక్టులు తీసుకోలేదు, ఎవరి వద్ద నుంచి ఒక్క చిల్లి గవ్వ కూడా నాకు అందలేదని విచారం వ్యక్తం చేశారు. 50వేలు తీసు కున్నట్లు నిరూపిస్తే గాంధీ బొమ్మ సెంటర్లో ముక్కు నేలకు రాస్తానని లక్షుమ య్య అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు వెంకటసుబ్బయ్య, శెట్టి రామ్మోహన్, సిద్దయ్య, ప్రసాద్, వెంకటేష్, శెట్టి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదికవి వాల్మీకి జీవితం ఆదర్శనీయం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆదికవి వాల్మీకి ఆదర్శ మానవుడని, ఆయన జీవితం ఆదర్శనీయమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆదికవి వాల్మీకి, జగద్గురుః ఆది శంకరాచార్యుల చిత్రపటాలకు పూలమాలతో నివాళులర్పించారు. సంస్కృత భాషలో ఏడు కాండాలు, 24 వేల శ్లోకాలతో ఆదికావ్యమైన సంస్కృత రామాయణాన్ని ప్రపంచానికి అందించిన ఆదికవి వాల్మీకి అని అన్నారు. అలాగే జగద్గురుః ఆది శంకరాచార్యులు గొప్ప తత్వవేత్త, కవి అని, అద్వైత సిద్ధాంత ప్రభోధకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, రామకృష్ణ, అలివేలమ్మ, అమర్, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీ, వెంకటేషు తదితరులు పాల్గొన్నారు.

**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి గర్హనీయం...**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ పై సనాతన ధర్మం పేరుతో న్యాయవాది రాకేష్ కిషోర్ బూటుతో దాడికి యత్నించడం గర్హనీయమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ప్రజాస్వామ్య వాది, ప్రతి భారతీయుడు దీన్ని ఖండించాల ని, నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పోలీసుల తీరు చాలా దారుణం

### బిసివై పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ సురే నిర్మల



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** బిసివై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పై పోలీసుల తీరు చాలా దారు ణమని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సురే నిర్మల యాదవ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లా డుతూ రైతులకు మద్దతుగా రామచంద్ర యాదవ్ నిలబడడం నేరామా అని ప్రశ్నించారు. డ్రగ్ కంపెనీకి రైతుల భూములు కట్టబెట్టాలని ప్రభుత్వం యత్నం చేస్తుంటే, రైతులు అందుకు వ్యతిరేకంగా ఉద్యమం చేశారని, వీరికి మద్దతుగా వెళ్లేందుకు సిద్ధమైన రామచంద్ర యాదవ్ ని పోలీసులు అడ్డగించి ఆపడం ఎంత వరకు న్యాయమన్నారు. రైతులకు మద్దతుగా ఉన్న రామచంద్ర యాదవ్ ని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని చూసి రాష్ట్ర ప్రభుత్వం భయపడుతుందని, రైతు వ్యతిరేక చర్యలకు ఎందుకు చేపడుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని ఉద్యమ స్ఫూర్తిని అణిచి వేయాలని చూస్తే రైతులందరూ ఏకమై కూటమి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకలించి వేస్తారని హెచ్చరించారు.

# అర్ధాంతరంగా ఆగిన పనులు చేపట్టాలి

### సంబంధిత అధికారులకు సూచన



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గత వైకాపా ప్రభుత్వంలో మొదలై మధ్యలోనే అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రధాన రోడ్ల పనులు వెంటనే చేపట్టాలని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ కోరారు. మంగళవారం ఆయన పులివెందుల–కడ ప ప్రధాన రోడ్ల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారు లకు ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రధాన రహదారి చాలా అధ్వాన స్థితికి చేరిందని, రాకపోకలకు తీవ్ర ఇబ్బంది తల్లెత్తిందన్నారు. వర్షాల కారణంగా మట్టి, బురుద పేరుకుపోయి వాహనదారులకు ప్రమాదాలు చోటు చేసుకుం టున్నట్లు వెల్లడించారు. ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లె ప్రధాన రోడ్డు ఇంత దారుణంగా తయారు కావడం, అధికారుల నిర్లక్ష్యంపై మండిప డ్డారు. ఆగిన పనులు చేపట్టకుంటే పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. వీటిపై దృష్టి సారించాలని సంబంధిత అధికారులను కోరారు.

# మొలకలచెరువు సాక్షిగా నారా కల్తీ మద్యం

### కూటమి ప్రభుత్వం కూలిపోయే రోజు దగ్గరుంది

### ఎంపీ అవినాష్ రెడ్డి విమర్శలు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** మొలకల చెరువులో కల్తీ మద్యానికి అడ్డ ఏర్పా టు చేసుకొని కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు నారా కల్తీ మద్యం తయారు చేస్తూ సీసా మీద స్టికర్ ఒరిజినల్ అతికించి కల్తీ మద్యాన్ని నింపి అక్కడనుండి గ్రేటర్ రాయలసీమకు, కృష్ణాజిల్లా నుండి కోస్తాంధ్ర, ఉత్తరాం ధ్ర వరకు నకిలీ మద్యం సప్లై చేస్తూ వందల కోట్ల రూపాయలు వెనకేసుకున్నా రని కడప ఎంపీ అవినాష్ రెడ్డి మండిపడ్డాడు. మంగళవారం కడప జిల్లా ఎస్పీ నచికేత విశ్వనాథ్ కలిసేందుకు వచ్చి ఆయన విలేకరులతో మాట్లాడు తూ సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తా అన్న చంద్రబాబు ఈరోజు రాష్ట్ర ప్రజలకు కల్తీ మద్యం తాపుతు సంక్షేమం వైపు తీసుకెళ్లడం ఇదేనా అని ఆయన విమర్శించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కల్తీ మద్యం తయారీలో ఆధారాలతో, అడ్డంగా దొరికిన కూటమి ప్రభుత్వం కు చీమకుటినట్లు చలనం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఇటువంటి ప్రభు త్వానికా ఓట్లు వేసి గెలిపించమా అని రాష్ట్ర ప్రజలు సిగ్గుతో తలవంచుకుంటు న్నారని కూటమి ప్రభుత్వం కూలిపోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన జోష్యం చెప్పారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు కల్తీ మద్యం తాపించేందుకు అహర్నిశలు కృషి చేస్తుందే తప్ప రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి ఆలోచనలు చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈరోజు రాష్ట్రంలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లిన నారా కల్తీ మద్యంతో కుటుంబాలు కూలిపోతున్నాయని ఇలాంటి కూటమి ప్రభుత్వానికి ప్రజల బాగోగుల కంటే అక్రమార్జన కోసం పోటీ పడుతున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు నుండి రాష్ట్రంలో వైసిపి నాయకులను అక్రమ కేసుల్లో ఇరికించడము దౌర్జన్యాలు చేయడము దాడులు చేయడము ఇవి తప్ప రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని మండిపడ్డాడు. పులివెందులలో వైఎస్ఆర్ పార్టీకి చెందిన అనేకమందిపై తప్పుడు కేసులు బనాయించి దాడులకు సైతం దిగుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు కోట్ల రూపాయలు అప్పులు చేసి అభివృద్ధి చేయక దండుకుంటున్నారని ఇలాంటి వాళ్లు ఇప్పటివరకు ప్రజలకు చేసింది ఏమీ లేకపోయినా అప్పులు మిగిలిచ్చారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై, కల్తీ మద్యంపై దృష్టి పెట్టి కేంద్ర ప్రభుత్వం స్పందించి నారా కల్తీ మద్యంపైన విచారణకు ఆదేశించాలని ఎంపీ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయులు కేవలం ఉద్యోగులు కాదు సమాజ నిర్మాతలు

## మెగా డీఎస్సీ – 2025 శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** "ఉపాధ్యాయులు కేవలం ఉద్యోగులు కాదు, వారు లిసమాజ నిర్మాతలులి. వారి చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంది. ప్రతి తరగతి గది నుంచి ఒక కొత్త ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించే శక్తి వెలువడాలి" అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. మెగా డీఎస్సీ – 2025 ద్వారా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల కోసం కడప జిల్లా కేంద్రంలో గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి తొలి సంతకం – విద్యకు నిదర్శనం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే చేసిన తొలి సంతకం లిమెగా డి ఎస్ సి ఫైల్‌పైనే చేయడం జరిగింది. ఇది విద్యాభివృద్ధిపై ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనంలిలి అని భూమిరెడ్డి స్పష్టం చేశారు. రికార్డు స్థాయిలో 150 రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి డీఎస్సీ ప్రక్రియలో రాజకీయ, పరిపాలనా అడ్డంకులు ఎదురైనా, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పట్టుదల కారణంగా రికార్డు స్థాయిలో కేవలం లి150 రోజుల్లోనేలి మొత్తం నియామక ప్రక్రియ పూర్తి చేయబడిందని ఆయన గుర్తుచేశారు. "అర్హులైన అభ్యర్థుల కలలు నెరవేరాయి. ఇంత వేగంగా డీఎస్సీ పూర్తి కావడం రాష్ట్ర చరిత్రలోనే ఒక మైలురాయిలిలి" అని ఆయన పేర్కొన్నారు.ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి యొక్క పవిత్రతను వివరిస్తూ, "ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలు నేర్పే వారే కాదు, భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే లిమార్గదర్శకులు" అని పిలుపునిచ్చారు. వారు బోధించే ప్రతి పాఠం, ప్రతి సలహా విద్యార్థి జీవితాన్ని ప్రభావితం చేస్తుందని, అందువల్ల విద్యార్థుల్లో లిలిసృజనాత్మకత, నైతిక విలువలనులి పెంచి, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు. డిజిటల్ యుగంలో సంస్కరణలు, ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న ఆధునిక సంస్కరణలను ఎమ్మెల్సీ వివరించారు. డిజిటల్ క్లాస్‌రూమ్‌లులి, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు స్మార్ట్ బోధన పద్ధతులు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యా వ్యవస్థలో అనుసంధానిస్తున్నామని తెలిపారు. భవిష్యత్ తరాలను లిలిగ్లోబల్ స్థాయిలో పోటీకిలి సిద్ధం చేయడమే ఈ సంస్కరణల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి సి నిత్యానంద రాజులు , కడప జిల్లా డి ఈ ఓ డి ఈ ఓ శంషుద్దీన్ , ఏ పి ఓపెన్ స్కూల్ కడప జిల్లా కోఆర్డినేటర్ సాంబశివ రెడ్డి ,మెగా డి ఎస్ సి కోఆర్డినేటర్ శ్రీ వెంకటేశ్వర్లురెడ్డి,ఎమ్ ఈ ఓ లు శ్రీ వెంకటేష్ , జి. శుభాషిణి రఫీక్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పరిసరాలశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

## వైద్యాధికారి విజయ వర్ధన్ రెడ్డి




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** పరిసర ప్రాంతాలుప్రజలు శుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి విజయవర్ధన్ రెడ్డి తెలిపారు. నివాసముండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవటం వల్లన వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తొట్టిగారిపల్లి వైద్యాధికారి విజయవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని తొట్టిగారి పల్లె పిహెచ్సిలో మంగళవారం ఆశ వర్కర్ల ప్రవేశం నిర్వహించారు . ఈ సమావేశాన్ని న్ని సిహెచ్ఓ చంద్రావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నర్సింహారెడ్డి మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతిరోజు లార్వా, ఫీవర్ ఇంటింటి సర్వేలు నిర్వహించాలన్నారు . లార్వా వల్లనే జ్వరాలు వస్తున్నాయ్ అన్నారు. దోమ పుట్టకూడదు , దోమ కుట్టకూడదు అన్నారు. నీటిని కాచి చల్లార్చి వడగట్టి తాగాలి అన్నారు. డెంగ్యూ మలేరియా చికెన్ గున్యాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్, అబెట్ ,బ్లీచింగ్ చల్లాలన్నారు . అదేవిధంగా ప్రతి పాఠశాలలో శుభ్రత వలన వచ్చు ప్రయోజనాలు, ఆపరి శుభ్రతపై ఉండడం వల్ల వచ్చు వ్యాధుల పట్లవిద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరుస్తున్నామన్నారు. దోమల నివారణకు దోమతెరలె సంపూర్ణ రక్షణ అన్నారు . వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ఎటువంటి జ్వరాలు వచ్చిన వెంటనే పీహెచ్సీకి పంపాలని ప్రతినిత్యం ఆరోగ్య సేవలను అందించాలన్నారు .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు ఏఎన్ఎంఎస్ ఆశాలు పాల్గొన్నారు

# సనాతన సూత్రధారుల నిగ్గు తేల్చాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దేశ అత్యున్నత న్యాయస్థానం ముఖ్య న్యాయ అధికారి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై రాకేష్ అనే న్యాయవాది దాడికి యత్నించిన ఘోర ఉదంతం లో నిజమైన సూత్రధారులు ఎవరన్నది నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. కడపలోని తన కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యంత అమానవీయ మైన ఈ ఈ ఘటన భారతదేశ న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా విమర్శించారు. దేశంలో నిష్పాక్షిక, స్వతంత్ర న్యాయవ్యవస్థను అడ్డుకునే అరాచక శక్తులు దీని వెనుక ఉన్నట్లు సందేహం వ్యక్తం చేశారు. సనాతన ధర్మం భుజానికి ఎత్తుకొనే కుట్రదారుల పన్నాగం బట్టబయలు కావాల్సి ఉందని పేర్కొన్నారు. లేని పక్షంలో భారత దేశ రాజ్యాంగం అమలు, చట్టసభల పనితీరును గాడిలో పెట్టే స్వతంత్ర న్యాయవ్యవస్థ మనుగడకు ముప్పు తప్పదన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ భారతీయ జనతా పార్టీ మతవిద్వేష విష బీజాల ఫలితమే నేడు దేశానికి పట్టిన దుర్గతిగా విమర్శించారు. దాడి అనంతరం సదరు న్యాయవాది సనాతన ధర్మాన్ని అడ్డుకుంటే సహించబోమని హెచ్చరించడం వెనుక దాగిన మర్మం ఏమిటో బహిరంగ రహస్యమన్నారు. ఈ అరాచకం అమానుష ఘటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది అన్నారు. కాబట్టి దీని వెనుక సూత్రధారులు ఎవరు అన్నది బట్టబయలు కావాల్సి ఉందన్నారు. చట్టాలు, రాజ్యాంగం ఉల్లంఘన, దేశ విభజనకు ప్రయత్నిస్తున్న జాతి వ్యతిరేక అల్లరి మూకల సంస్థ చేస్తున్న దురాగతాలకు ఈ ఘటన కారణభూతమైందన్నారు నిష్పాక్షిక న్యాయం వద్దనే విధంగా ఈ దాడి ఉద్దేశంగా కనబడు తోందన్నారు. ఇటీవల గౌరవ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ బీహార్ తల్లి నీ రాష్ట్రీయ స్వయంసేవక్ శత దినోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించగా ఆమె తిరస్కరించారు. ఈ నేపథ్యంలో సిబిఐ పై ఈ దాడి కి ప్రయత్నించడం అనేక సందేహాలకు తావిస్తోందన్నారు. న్యాయవ్యవస్థను తమ గుప్పెట్లోకి తీసుకుని తద్వారా అశాంతి, హింస, అరాచక పరిస్థితులను వ్యాపింపజేసేందుకు సూత్రధారులు ప్రయత్నించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు.

# సుప్రీంకోర్టు సిజె రామకృష్ణ గవాయిపై దాడి దుర్మార్గం

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రామ కృష్ణ గవాయిపై బూటుతో అడ్వకేట్ కిషోర్ దాడి చేయడం దుర్మార్గమని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్, శ్రీనివాస ల రెడ్డి, జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి లు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు .ముఖ్యంగా భారత రాజ్యాంగంలో అత్యున్నతమైనటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి సహించరానిదని తెలిపారు .న్యాయబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగపరంగా తీర్పులిస్తున్న సుప్రీంకోర్టు సీజే పై దాడి చేసి, బెదిరించే ధోరణి చేయడం వారి అవివేకానికి నిదర్శనం అని తెలిపారు. బెదిరింపులతో భయాందోళన సృష్టించడం మూర?త్వం అని తెలిపారు. ఇలాంటివి భారత రాజ్యాంగ అమలులో ఉన్న భారతదేశంలో సాధ్యం కాదని తెలిపారు .ఇలాంటి పరిస్థితిలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నదని రాజ్యాంగంలో చాలా స్పష్టంగా ఉన్నదని తెలిపారు ..సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే దాడికి ప్రయత్నం చేసిన వారిపై సమయమనం పాటించటం సీజే గొప్పత నానికి నిదర్శనం అని తెలిపారు. ఇలాంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆ విధంగా ఉండడం గొప్ప తనమని కొనియాడారు .కనుక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సిఐటిగా డిమాండ్ చేశారు.

# పారిశుధ్య కార్మికునికి స్వచ్ఛ వారియర్ అవార్డు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికునికి స్వచ్ఛ వారియర్ అవార్డు రావడం జరిగింది అని పులివెందుల పురపాలక కమీషనర్ రాముడు పేర్కొన్నారు. సందర్భంగా పత్రికా ముఖంగా తెలియజేస్తూ స్వచ్ఛాంధ్ర పురస్కారాలు– 2025 లో భాగంగా 6.10.2025 తేదిన సభాభవన్ కడప నందు జరిగిన కార్యక్రమం లో పులివెందుల పురపాలక సంఘంలోని పారిశుధ్య కార్మికునిగా పనిచేస్తూ బాకరపురం ఏరియాలో ఇంటింటి చెత్త సేకరణ చేయు పి. భాస్కర్ కీ స్వచ్ఛ వారియర్ అవార్డు జిల్లా కలెక్టర్ డాక్టర్ చేరికూరి శ్రీధర్ మరియు సి ఆదినారాయణ రెడ్డి, శాసన సభ్యులు, జమ్మలమడుగు, జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ కి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం అందజేయాలి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కడప జిల్లాలోఅకాల వర్షానికి దెబ్బతిన్న వరి,ఉల్లి పసుపు. ఇతర పంటలు పూర్తిగా వర్షపు నీటితో మునిగి పంటలు దెబ్బతిన్నాయని పులివెందుల కాంగ్రెస్, పిసిసి, డెలిగేట్, వేలూరు. శ్రీనివాసులు రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి బాలం సుబ్బరాయుడు, అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. జిల్లా లో మైదుకూరు. సిద్ధవటం. ఇతర ప్రాంతాల్లో అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వారికి నష్టపరిహారం అందజేసి వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భరోసాకల్పించాలన్నారు.రైతు లు అప్పులు చేసి పంటను సాగుబడి చేశారని తీరా పంటలు దిగుబడి వచ్చే సమయంలో అకాల వర్షానికి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతు కుటుంబాలకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు కోరారు..

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణం అని అన్నారు. అటువంటి గొప్ప కావ్యాన్ని రచించి యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి గారు సమాజానికి అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె. ప్రకాష్ బాబు , ఎ.ఆర్ అదనపు ఎస్పీ బి. రమణయ్య, ఏ.ఆర్ డీఎస్పీ నాగేశ్వరావు, ఆర్.ఐ లు శివ రాముడు, టైటాస్, శ్రీశైల రెడ్డి, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ప్యాప్టో ధర్నాలో పాల్గొన్న మైదుకూరు ఎస్టీయూ శ్రేణులు




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** విజయవాడ ధర్నాచౌక్ లో మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి ప్యాప్టో ధర్నాలో (ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) మైదుకూరు ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల్ని పరిష్కరించాలని, పిఆర్సి కమిటీ వేయాలని, ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న 4డిఏలు విడుదల చేయాలని, బోధనేతర పనులనుండి ఉపాధ్యాయులను తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిలర్ కూశెట్టి పాలకొండయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు బి.కె సురేష్,ఎస్టీయు సీనియర్ నాయకులు గంగారపు చంద్ర శేఖర్,కిరణ్ కుమార్,నాగరాజ ప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యురాలికి ఆశ్రయించిన సేవాశ్రమం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** వరికుంట్ల యానాది కాలనీ నందు అడవి మీద ఆధారపడి జీవించే లక్ష్మమ్మ (71) అనే నిరుపేద వృద్ధురాలికి పిల్లలు లేరు, భర్త చనిపోయాడు. బంధువులు కూడా లేకపోవడంతో తినడానికి, ఉండటానికి చాలా అవస్థలు పడేది. ఈ విషయాన్ని కాలనీవాసులు వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి సమాచారం ఇచ్చారు. స్పందించిన ఆయన ఓబులాపురం గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న తమ సేవాశ్రమాన్నికి వాహనంలో తీసుకెళ్ళి ఆశ్రయం కల్పించి అండగా నిలిచారు. ఏ ఆదరణ లేని అభాగ్యులకు తమ సేవాశ్రమం ద్వారా ఉచితంగానే ఆశ్రయం కల్పించి అన్ని సేవలు అందిస్తామని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు

# అధికారం మారిన.. అభివద్ధికి దూరం..

### గత పాలకుల నిర్లక్ష్యం,, ఇప్పటి పాలకుల అలసత్వం- నగరంలో మత్యుంజయ కుంట,, అభివద్ధికి ఆమడ దూరం

### - కనీస మౌలిక వసతులు కల్పించని నగరపాలక సంస్థ అధికారులు - అవస్థల్లో మృత్యుంజయ కుంట ప్రజలు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** మేడి పండు చూడు మేలిమై ఉండు పొట్ట విప్పి చూడు పురుగులుండు సామెత చందగా కడప నగరపాలక సంస్థ అధికారుల పనితీరు తయారయింది. ఇందుకు నిదర్శనం కడప నగరంలోని మత్యుంజయకుంట ప్రాంతమే నిదర్శనం, ఈ కాలనీ పూర్తిస్థాయిలో అభివద్ధికి ఆమడ దూరంలో ఉంది. గత 20 సంవత్సరాల కిందట కడప పట్టణం మున్సిపాలిటీగా ఉన్నప్పుడు అభివృద్ధి పూర్తిస్థాయిలో జరిగేందుకు నిధులు తక్కువగా ఉండటంతో పట్టణం అభివృద్ధి చెందలేదు. కానీ 2004 సంవత్సరంలో కడప జిల్లా వాసి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం తదనంతరం కడప నగరానికి నిధుల వర్షం కురిసింది. దీంతో మరో సింగపూర్ సిటీగా మార్చేందుకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్ల వెడల్పు, కూడళ్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులతోపాటు నగరంలో మౌలిక వసతుల ఏర్పాటుకు సంబంధించిన పనులు కోసం కడప నగరం చుట్టూ ఉన్న గ్రామపంచాయతీలను కలుపుతూ నగరపాలక సంస్థగా ఏర్పాటు చేశారు. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కడప నగరానికి వందలాది కోట్ల రూపాయలు నిధులు వచ్చాయి. కానీ అనుకున్న మేర అభివృద్ధి జరగలేదు. ఎక్కడే గాని భూగర్భ డ్రైనేజీ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం గానీ, రోడ్ల విస్తరణ చేయడం వంటి పనులు జరగలేదు.

### మున్సిపాలిటి నుంచి కార్పోరేషన్‌గా...

కడప నగరం మున్సిపాలిటి నుంచి కార్పోరేషన్‌గా మారిని అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు ఉంది. కడపలోని మత్యుంజయకుంట మాత్రం ఇప్పటికి ఎలాంటి మౌలిక వసతులకు నోచుకోలేదు, రోడ్లన్ని గుంతల మయంగానే ఉన్నాయి. సరైన సిమెంట్ రోడ్లు లేవు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. దీంతో చిన్నపాటి వర్షం కురిసిన రోడ్లన్నీ వర్షపునీటితోపాటు మురుగునీటితో నిండిపోతాయి. మరీ వర్షం ఎక్కువైతే వర్షపునీరు ఇళ్లలోకి పోవడంతో పాటు పురుగు బుట్ట చేరుతుంది. దీంతో ఇక్కడ ప్రజలు బిక్కుబిక్కుమని జీవనం సాగించాల్సిన పరిస్థితులు ఉన్నాయి.



ఇలా పలు సమస్యలతో జనాలు పడరాని పాట్లు పడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు కానీ స్థానిక నాయకులకు గానీ చీమకుట్టినంత చలనం కూడా లేదు. అలాగే డ్రైనేజి వ్యవస్థ సరిగా లేని కారణంగా మురుగునీరంతా ఇళ్ల మద్యలో నిలిచి దోమలకు ఆవాసాలుగా మారాయి. దీంతో దోమాల కారణంగా జనాలు రోగాల బారిన పడుతున్నారు. మృత్యుంజయ కుంట వాసులు ఇన్ని సమస్యలతో అల్లాడిపోతున్న కార్పొరేషన్ అధి కారులు మాత్రం అపక్కకు వంగి తొంగి చూసినపాపాన పోలేదు. దీంతో మృత్యుంజయ కుంట వాసులకు అవస్థలు తప్పడం లేదు. పన్నులు కడుతున్నా.. పట్టిం చుకోరా మృత్యుంజయ కుంట వాసులు ఇంటి పన్ను తోపాటు నీటి పన్ను చెల్లిస్తున్నారు. అయినా అభివృద్ధి గురించి మాత్రం స్థానిక కార్పొరేటర్ కానీ నగరపాలక సమస్త అధికారులు కానీ పట్టించుకోవడం లేదని ఇక్కడ ప్రజలు వాపోతున్నారు. మా గోడు పట్టించుకునే వారే లేరా అని గగ్గోలు పెడుతున్నారు. అటు పాలకులుకానీ, ఇటు అధికారులుకానీ స్పందించి మా కష్టాలను వెంటనే తీర్చాలని వేడుకుంటున్నారు.

### ఎమ్మెల్యేనైనా స్పందించాలి...

నగరం నడిబొడ్డున ఉన్న మృత్యుంజయ కుంట సమస్యలపైన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి స్పందించాలని స్థానిక వాసులు కోరుకుంటున్నారు. మా కుంట కు నిధులు కేటాయించి వెంటనే అభివృద్ధి చేయాలని వేడు కుంటున్నారు. లేకపోతే వచ్చే ఎన్నికల్లో మమ్మలను ఓట్లు అడిగేందుకు వస్తే మేమేంటో చెబుతామని హెచ్చరిస్తున్నారు. . ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు కానీ , నగరపాలక సంస్థ అధికారులు కానీ స్పందించి సమస్యలను పరిష్కరించాలని మృత్యుంజయ కుంట వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## త్వరలో ‘వెయ్యేళ్ల తెలుగు సాహిత్యం

### - రాయలసీమ భాగస్వామ్యం’ పుస్తకావిష్కణ - ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి వెల్లడి

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** మహోజ్వలమైన రాయలసీమ వెయ్యేళ్ల తెలుగు సాహిత్య వైభవాన్ని చాటి చెప్పడానికి ‘వెయ్యేళ్ల తెలుగు సాహిత్యం - రాయలసీమ భాగస్వామ్యం’ అనే పేరుతో త్వరలో ఒక విశిష్టమైన గ్రంథాన్ని ఆవిష్కరించబోతున్నట్లు వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం వారి ఆధ్వర్యంలో ఈ పుస్తక ప్రచురణ జరుగుతున్నదని, రాయలసీమకు సంబంధించిన సాహిత్యాన్నంతా సాహిత్య ప్రక్రియల కనుగుణంగా అధ్యయనం చేసిన ప్రసిద్ధ కవులు, పండితులు, అవధానులు, విమర్శకులు, నాటక కర్తలు, కథకులు, నవలాకారులు, పరిశోధకులు మొదలైన వారితో ఈ గ్రంథానికి పరిశోధనాత్మకమైన వ్యాసాలు వ్రాయించినట్లు చెప్పారు. రాయలసీమ భౌగోళిక స్వరూపంతో మొదలైన ఈ గ్రంథంలో రాయలసీమ ప్రాచీన సాహిత్యం, పౌరాణిక , దేశీ, జానపద సాహిత్యాలు, పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమయ్య, విశ్వకవి వేమన, కాలజ్ఞాని వీరబ్రహ్మం, శతక, అవధాన సాహిత్యాలు, రాయలసీమ భాష, బాల సాహిత్యం, నాటకం, చారిత్రక పద్య కావ్యాలు, సాహిత్య విమర్శ, ఆధునిక పద్య కావ్యాలు, ఆధునిక వచన కవిత్వం, అభ్యుదయ సాహిత్యం, రాయలసీమ పత్రికల ప్రస్థానం, కవయిత్రులు, రాయలసీమ నుండి వచ్చిన నవల, కథా సాహిత్యాలు, సంస్కృతి సంప్రదాయాలు, జానపద కళా వైభవం, ప్రసిద్ధ ఆలయాలు మొదలైన విలువైన వ్యాసాలు చోటుచేసుకున్నాయన్నారు. తొలి ప్రాచీన తెలుగు కవి నన్నెచోడుడు మొదలు నిన్న మొన్నటి పుట్టపర్తి నారాయణచార్యులు వరకు వందలాది మంది కవులు తెలుగు సాహితీ ప్రపంచంలో అద్భుతమైన కావ్యాలు రాసి చిర స్మరణీయమైన స్థానాన్ని అలంకరించారని, ఆధునిక కాలంలో సాహిత్యానికి సంబంధించిన ప్రతి ప్రక్రియలో రాయలసీమ తన అస్తిత్వాన్ని నిలుపుకుందని, ఇంత గొప్ప చరిత్ర కలిగిన రాయలసీమ సాహిత్యాన్ని అక్షర బద్ధం చేయడం మనందరి బాధ్యతని గుర్తు చేశారు. ఈ గ్రంథ ప్రచురణలో వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘ కార్యవర్గం అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలు ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం వినియోగించుకోవాలి..!

### యూపీ హెచ్‌ఎఫ్సి వైద్యాధికారి సౌమ్య

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** పట్టణంలో కోటవీధి లో మంగళవారం ఆశ వర్కర్ల సమావేశంలో మలేరియా సబినిటీ ఆఫీసర్ ఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వై వైద్యఅధికారిసౌమ్య మాట్లాడుతూ అన్ని రకాల జబ్బులకు ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు వ్యాధిగ్రస్తులు ప్రైవేట్ ఆస్పత్రి వైద్యం కొరకు వెళ్లివేల రూపాయలుఖర్చులుపెట్టుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది సేవలు అన్నివేళలా వైద్యం అందించినందుకు సిద్ధంగా ఉన్నారన్నారు వేల రూపాయలు ఖర్చు చెల్లించకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను సంప్రదించి ఉచితంగా వ్యాధి నివారణ చేయించుకోవాలన్నారు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ లార్వా పూర్తిగా నిర్మూలించాలని అన్నారు ప్రతిరోజు వైద్య సిబ్బంది ఇంటింట సర్వే నిర్వహించాలి ప్రజలను చైతన్యపరచాలని అన్నారు వారికి కాచి వడగట్టిన నీటిని త్రాగాలని ఇంటి పరిసరాల పడవేసిన టైర్లు కూలర్లు గుర్తించాలన్నారు దోమ లు కాయిన్స్ జట్లు వాడకుండా దోమల నివారణకి వేపాకు పొగ వేయడం వల్ల దోమల కొట్టకుండా నివారించవచ్చని



అన్నారు దోమతెరలను వాడటం శ్రేయస్కరం అన్నారు నిండు వస్త్రాల ధరించాలి అన్నారు నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ మురికి నీటిలో ఆ బైట్ తడి ప్రదేశాల్లో బ్లీచింగ్ చెల్లించాలన్నారు అలాగే బాల బాలికలకు వ్యక్తిగత శుభ్రతను గురించి అవగాహన కల్పించామన్నారు వారికి త్రాగే నీటిని గురించి భోజనాల గురించి పరిశీలిస్తున్నమన్నారు హెల్త్ అసిస్టెంట్ ఎస్ శ్రీరామయ్య గ్రామాల సందర్శించి జ్వరాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు టీ బి సూపర్వైజర్ భారతమ్మ లక్ష్మీదేవి ఏఎన్ఎంస్ ఆశాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఇరిగేషన్, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నీట మునిగిన మైదుకూరు

### సిపిఎం నాయకుల విమర్శలు, - నీళ్లను తోడేందుకు వెనువెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్,



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీలో అధికారుల అతి జాగ్రత్త వల్లే గత రెండు రోజులుగా పొట్టి శ్రీరాములు సర్కిల్ మొత్తం నీళ్లతో నిండిపోయిందని సిపిఎం మండల కార్యదర్శి షరిఫ్ ఆరోపించారు, సోమవారం రాత్రి కురిసిన వర్షానికి మైదుకూరు మున్సిపాలిటీలోని వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర నుండి కూరగాయల మార్కెట్, బద్వేల్ రోడ్డు భారత్ థియేటర్,పొట్టి శ్రీరాములు సర్కిల్ రంగసింహ హాస్పిటల్ వరకు మోకాలెత్తు మురుగు నీటితో రోడ్లన్నీ నిండి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో మంగళవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రచెరువు, నీరునిల్వ వున్న ప్రాంతాలను పర్యటించారు, అనంతరం పొట్టి శ్రీరాములు సర్కిల్ దగ్గర నీటిలో నిలబడి ఆందోళన నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ నీటిపారుదల అధికారులు, మున్సిపల్ అధికారుల అతి జాగ్రత్త, నిర్లక్ష్యం కారణంగానే గత రెండు రోజులుగ మున్సిపాలిటీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. అక్టోబర్ నెలలో వర్షాలు వస్తాయని తెలిసి కూడ ఎర్ర చెరువును పూర్తిగా నింపడం సరికాదని ఈ కారణంగానే సోమవారం కురిసిన భారీ వర్షం కారణంగ ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన నీరు ఎర్ర చెరువులో కలిసి టౌన్ లోని రోడ్లను ముంచేత్తాయని వర్షపు నీరు వెళ్లడానికి సరైన కాలువలు లేకపోవడం ఉన్న కాలువలు ఆక్రమణకు గురై కుంచించుకు పోయిన కారణంగానే పెద్ద మొత్తంలో నీరు రోడ్లమీది కొచ్చాయని, రోడ్ల మీదికి వచ్చిన నీటిని వెను వెంటనే కాలువల ద్వారా పంపాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని.అంతిమంగా రైతులు వాహనదారులు సాధారణ ప్రజలు చిరు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు., రోజు రోజుకు అభివృద్ధి చెందాల్సిన మైదుకూరు ఇలా వర్షం వచ్చిన ప్రతిసారి చెరువులను తలపిస్తుందని సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని సకాలంలో ఆక్రమణదారుల మీద చర్యలు చేపట్టి మురుగు కాలువలలో ఉన్న పూడికలు తీయాలని, రెండు రోజులుగా పట్టణంలో ప్రవహిస్తున్న మురుగునీరు కారణంగా అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గురయ్య, నాయకులు జహంగీర్ భాష,హుస్సేన్, శివ, పాల్గొన్నారు.

# జస్టిస్ గవాయి పై జరిగిన సంఘటనను ఖండిస్తున్నాం

### ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గంగాధర్

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** భారత అత్యున్నత న్యాయ సంస్థ అయినా సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన అవమానకరమైన సంఘటనను నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కాలింగిరి గంగాధర్ తీవ్రస్థాయిలో ఖండించారు. నగరంలోని ఎన్ టి ఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కనుక, ఇటువంటి సంఘటన, పరోక్షంగా భారతదేశంలోని దళిత, గిరిజన సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరినే అవమానించినట్లేనని చెప్పారు. ఇలాంటి సంఘటనలు భారత రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లేనని, సంఘటనకు కారణం అయిన న్యాయవాది రాకేష్ కిషోర్ ను బహిరంగంగా ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉత్తమ ఉపాధ్యా యుడి గాహరి నాథరెడ్డి ఎంపిక



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** కడప ఏయి డెడ్ స్కూల్స్ ఆధ్వర్యం లో సింహాద్రి పురం శ్రీమేధ హైస్కూల్ ఉపాధ్యా యుడు అవార్డు కు ఎంపికై నట్లు పాఠశాల క రెస్పాండెంట్ కర్ణ చంద్ర శేఖరెడ్డి తెలిపారు ప్రొద్దుటూరు లో నిర్వహించిన సమావేశం లో కడప డిప్యూటీ డీఈఓ రాజగోపాల్ రెడ్డి ఎమ్ ఈ ఓ సరస్వతి చేతుల మీదుగా కర్ణ హరినాథ్ రెడ్డి ఉత్తమ అవార్డు షీల్డును అందుకున్నారు ఈ సందర్భంగా పాఠ శాల కరస్పా డెంట్ కర్ణ చంద్ర శేఖర్ రెడ్డి విజయ లక్ష్మి భయపు రెడ్డి సలహాదారు వెంకట నాథరెడ్డి తదితరులు ఉపాధ్యాయుడు హరినాథరెడ్డి కు అభినందనలు తెలిపారు

## దువ్వూరు కస్తూర్బా గాంధీ పాఠశాలకు స్వచ్ఛ్ ఆంధ్ర పురస్కారం..2025

### - కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రత్యేక అధికారి ఎం.మల్లేశ్వరి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నకు స్వచ్ఛంద్ర అవార్డ్..2025(డిస్ట్రిక్ట్ లెవెల్ అవార్డు)స్వచ్ఛ పాఠశాల కేటగిరీ లో సోమవారం కలెక్టరేట్లోని సభా భవనంలో జిల్లా కలెక్టర్ చేకూరి శ్రీధర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని పాఠశాల ప్రత్యేక అధికారి మల్లే శ్వ రి అందుకున్నారు.సందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారి మల్లేశ్వరి మా ట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డు అందుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీద అందుకోవడం చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు. స్వచంద్ర కార్యక్రమంలో కడప జిల్లాలో కస్తూబా గాంధీ పాఠశాల రావడానికి తనతో పాటు పాఠశాల సిబ్బంది కృషి కూడా ఎంత గానో ఉంది అని అన్నారు. అందువలనే ఈ పురస్కారం వచ్చిందని తెలి పారు. రాబోయే రోజుల్లో కస్తూర్బా బాలికల విద్యాలయమును రాష్ట్రంలోనే 1 స్థానంలో ఉండే విధంగా తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## ఆప్ నియోజకవర్గ ఇంచార్జీగా రహంతుల్లా

### - స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆమ్ఆద్మీపార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జీగా రహంతుల్లా నియామకం అయ్యారు. ఆ మేరకు ఆ పార్టీ అధిష్టానం నియామక పత్రాలు జారీ చేసింది. జాతీయ నేత మణి నాయుడు, రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ కుమార్ ఆదేశాల ప్రకారం ఉపాధ్యక్షుడు వెంకట చలపతి జిల్లాలోని కడప, కమలాపురం, పులివెందుల, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంఛార్జీలను ప్రకటించారు. సాజీద్ హుస్సేన్(కడప), షరీఫ్(కమలాపురం), రహంతుల్లా(పులివెందుల), ఫిజా దస్తగిరి (ప్రోదుటూరు) లను ఇంఛార్జిగా నియమితులయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సన్నద్ధం అవుతుందని, దీంతో నియోజ కవర్గాల వారీగా ఇంఛార్జీలను నియమించినట్లు వారు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తామని, పార్టీ ఆదేశాల మేరకు బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కన్వీనర్ దాదాపీర్, పీరుబాషా, గౌస్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## రంగనాయకులుకు తుది వీడ్కోలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యాయులుగా పనిచేసున్నటువంటి రంగనాయకులు సంస్థ ద్వారా జరిగేటువంటి కార్యక్ర మాలన్నింటిలో కీలకమైన వ్యక్తిగా విద్యార్థులకు తన కళారూపాలను బోధించేవారు. ఆయన సోమవారం అకస్మాత్తుగా మరణించడం జరిగింది.

ఈ మరణం పట్ల జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సంతాపం వ్యక్తం చేస్తుంది. రంగనాయకులు జన విజ్ఞాన వేదిక చేపట్టినటువంటి కళా జాతాలు జిల్లా వ్యాప్తంగా పర్యటించి శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులకు అందించడంలో తమ వంతు కృషిని చేశారు. అలాగే ప్రభుత్వ గ్రంథాలయాల్లో పిల్లలకి అనేక రకాల యాక్టివిటీస్ ని చేపించడమే కాకుండా వివిధ రకాల వస్తువులను పిల్లల చేత క్రాఫ్టింగ్ చేయడం, పెయింటింగ్ చేయడం, డ్రాయింగ్ చేపించడం లాంటి అనేక కార్యక్రమాల్లో ముందుండి పనిచేశారు. జెవివి వేసవి సెలవుల సందర్భంగా చేపట్టిన వేసవి వినోదం కార్యక్రమంలో ఈయన పిల్లలతో మమేకమై నెలరోజులపాటు వారి మధ్య చిన్నపిల్లలు లాగా కలిసిపోయి వివిధ కళారూపాలను బోధించడం జరిగింది. కడప బాలోత్సవం పేరిట గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి పిల్లల పండగలో ఆయన ప్రధాన మైనటువంటి పాత్ర పోషించడం జరిగింది.ఈ సందర్భంగా వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ తుది వీడ్కోలు కార్య క్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా గౌం ౕవాధ్య క్షులు ఏ రఘునాథరెడ్డి, జిల్లా నాయకులు దేవ దత్తం, రాజశేఖర్ రాహుల్, వెంకట రామరాజు, సరస్వతి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంక టేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, శివరామ్, పద్మావతి, రామసుబ్బమ్మ, రాజేష్ పాల్గొన్నారు.

# 18 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ, కడప ఆధ్వర్యంలో 2025 చెకుముకి సైన్స్ సంబరాలు 8, 9, 10 తరగతుల విద్యార్థుల కోసం తెలుగు, ఇంగ్లీషు భాషల్లో నిర్వహించే చెకుముకి పరీక్షలు అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో జరుగుతాయి. ఇందుకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కడప మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ తన విద్యార్థి కాలంతో పోల్చి, ఈ పరీక్షలు విద్యార్థుల్లో పోటీ భావన పెంపొందించడంతో పాటుగా శాస్త్రీయ అవగాహనను వెలుగులోకి తీసుకొస్తాయని పేర్కొన్నారు.జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ మాట్లాడుతూ టెక్నాలజీ విస్తరణ కాలంలో ఇలాంటి పరీక్షలు విద్యార్థులకు ఉత్తేజాన్ని ఇస్తాయని, పాఠశాల నుండి రాష్ట్ర స్థాయిల వరకు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు.బీసీ కార్పొరేషన్ ఆఫీసర్ డాక్టర్ రాజ్యలక్ష్మి ప్రసంగిస్తూ ఈ పరీక్షలు ప్రభుత్వ అనుమతితో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించబడుతాయని తెలిపారు.పరీక్ష తేదీల వివరాలు: అక్టోబర్ 18: పాఠశాల స్థాయి,నవంబర్ 1: మండల స్థాయి,నవంబర్ 23: జిల్లా స్థాయి,డిసెంబర్ 12, 13, 14: రాష్ట్ర స్థాయి.ఈ కార్యక్రమాలు విద్యార్థుల శాస్త్రీయ అవగాహన పెంచేందుకు, పోటీ తత్వాన్ని ప్రోత్సహించేందుకు 35 సంవత్సరాలుగా ప్రాము ఖ్యం పొందుతున్నాయి.పరీక్షల్లో పాల్గొనడానికి మరిన్ని వివరాలు ,అప్డేట్స్ కోసం సందర్శించండి: ఫోన్: 97053 33305 ఇమెయిల్: మీ ప్రతిభను పరీక్షించుకునేందుకు, విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు అవకాశం వాడుకోండి.జన విజ్ఞాన వేదిక విద్యార్థుల విజ్ఞానం కోసం 37 సంవత్సరాల నుంచి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రాజశేఖర్ రాహుల్ సృజన్ కుమార్, వెంకటరామరాజు, సరస్వతి ,శివరాం ,షామీర్ భాష, నరసింహారెడ్డి ,రవి పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేసిన అడ్వకేట్ ను శిక్షించాలి..

భారత రాజ్యాంగంపై దాడి చేసిన మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను శిక్షించాలి
సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన




కడప అక్టోబర్ 7 సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడి భారత రాజ్యాంగం పైన దాడి చేసిన మతోన్మాది అయిన న్యాయవాది రాకేష్ కిషోర్ ని శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్, చంద్రశేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాంద్ బాషా, దళిత ప్రజా సంఘాల నాయకులు జకరయ్య, పిచ్చయ్య, కేశవ, జుట్టు నారాయణ లు మాట్లాడుతూ అత్యున్నత స్థాయికి ఎదిగిన ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళిత మేధావి ని బి ఆర్ గవాయ్ గారి ఎదుగుదలను మతోన్మాదులు సహించలేకపోతున్నారని అందులో భాగంగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేశారని ఇది భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావిస్తున్నామ న్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే ఇలాంటి దుర్మార్గపు దాడులకు పాల్పడుతుంటే ఇక సామాన్య ప్రజా దళితులపై ఏ రక్షణ ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు సిజెఐ గవాయి పై దాడి చేసిన 71 ఏళ్ల న్యాయవాది రాకేష్ కిషోర్ వీడు మరో గాడ్సేనా, భారతదేశానికి పాకిస్తాన్ టెర్రరిస్టుల కన్నా చాలా ప్రమాదకరమని తక్షణమే రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు. బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ ఆగడాలు ఎక్కువైపోయాయని ఈ దేశంలో ఏం తినాలో ఏ గుడ్డ కట్టాలన్నా ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు నిర్ణయించడం సిగ్గుచేటు అన్నారు.

## కడప పెద్ద దర్గా ఉరుసు మహోత్సవ టెండర్లు వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలోనే నిర్వహించాలి

– వక్ఫ్ బోర్డుకే అధికార హక్కు
– జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేత



**కడప మేజర్‌న్యూస్ :** మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, ఏపి వక్ఫ్ బోర్డు చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి పలుమార్లు వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని పెంపొం దించుకోవాలని, వక్ఫ్ ప్రాపర్టీలను రక్షించుకోవాలని సూచించారని, ఈ నేపథ్యంలో కడప అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా)ఉరుసు మహోత్సవ టెండర్లను వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో బహిరంగ టెండర్ల రూపంలో నిర్వహించడం ద్వారా వక్ఫ్ బోర్డుకు భారీ ఆదాయం లభిస్తుందని మైనార్టీ రైట్స్ ఫోరమ్ నేతలు అన్నారు. గతంలో స్థానిక మున్సిపల్ పరిధిలో నిర్వహించిన టెండర్లతో పోల్చితే, బహిరంగ టెండర్ల ద్వారా కనీసం పది రెట్లు అధిక ఆదాయం సాధ్యం అవుతుందన్నారు. ఆ ఆదాయాన్ని నిరుపేద ముస్లిం సమాజాభివృద్ధికి వినియోగించ వచ్చన్నారు. కడప పెద్ద దర్గా వక్ఫ్ ప్రాపర్టీ కింద నమోదు చేయబడిందని, వక్ఫ్ ప్రాపర్టీపై పూర్తి హక్కు వక్ఫ్ బోర్డుకే ఉంటుందని తెలిపారు. అయితే ప్రభుత్వ సంస్థలు, మున్సిపల్ అధికారులు వక్ఫ్ ప్రాపర్టీపై హక్కులు చెలాయించడం విచారకరమన్నారు. ఇకపై ప్రతీసారి వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలోనే టెండర్లు నిర్వహించి, వచ్చిన ఆదాయాన్ని వక్ఫ్ బోర్డుకే చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి(డిఆర్ఓ), మున్సిపల్ కమీషనర్ కీ వినతి పత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు దస్తగిరి, అధికార ప్రతినిధి డా. షేక్ ఇబ్రహీం, షేక్ మహమ్మద్ మున్నా, పఠాన్ సలీం, ఖదీర్, ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి

– జిల్లా కలెక్టర్, వ్యవసాయ జేడీ కీ వినతి పత్రం



**కడప మేజర్‌న్యూస్ :** వరి ధాన్యానికి మద్దతు కల్పించి రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ని పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి లు విన్నవించారు. మంగళవారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ జేడీ చంద్ర నాయక్ లను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె మండల పరిధిలో ఉన్న అలిరెడ్డిపల్లి, తువ్వపల్లి, కుమ్మరాంపల్లి, ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి గ్రామాల్లో ప్రధానమైన పంటగా వరిని సాగు చేశారని, అయితే గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటా రూ.2369 ఉన్నప్పటికీ, దళారులు రూ.1340 లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని వాపోయారు. వీటిని అరికట్టి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర కల్పించాలని కలెక్టర్ ని కోరామన్నారు. అలాగే ఆ నాలుగు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే వీటి అమలుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులు శంకరయ్య, వెంకట నారాయణ రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి

కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై. సుదర్శన్ రెడ్డి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని పాలెం పల్లె, రూకవారిపల్లె, కౌలు రైతులతో కలిసి కౌలు రైతులతో కలిసి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కౌలు రైతు లతో కలిసి ఎమ్మార్వో ఆఫీస్ నందు డిప్యూటీ తహసిల్దార్ శివారెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేక ఎన్నో ఉపాధి పథకాలను కోల్పోతున్నా రన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద కౌలు రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం గౌరవాధ్యక్షుడు మనోహర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కౌలు రైతులు పాల్గొన్నారు.

## దళితుని మీద దాడి అంటే రాజ్యాంగం పై దాడి

ఈ నిజాన్ని సమాజం గుర్తించాలి...
దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దళితుని మీద దాడి అంటే రాజ్యాంగంపై దాడి ఈ నిజాన్ని సమాజం గుర్తించి,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి మీద దాడి చేయడం మన దేశ ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు అవమానం అని దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక దళితుడు ఎంత పెద్ద పదవిలో ఉన్నా దాడికి గురికాక తప్పదు అనేది ఈ సంఘటన మరోసారి నిరూపించింది.దళితులు అధికారం లో ఉండటం చూసి ఓర్చుకోలేక, ద్వేష పూరిత దాడులకు పాల్పడుతున్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు, సమానత్వం, రాజ్యాంగ న్యాయం, దళితుల ఆత్మగౌరవంపై దాడి.మేము ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం.ప్రధాన న్యాయమూర్తి పై దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మేము ప్రభుత్వాన్ని, కేంద్ర దర్యాప్తు సంస్థలను డిమాండ్ చేస్తున్నాము.ఇలాంటి సంఘటనలు దేశంలో దళితులు ఎదగకుండా చేయాలనే కుట్రలుగా మేము చూస్తున్నాం.

# దరఖాస్తుల ఆహ్వానం

**కడప, టౌన్, మేజర్‌న్యూస్ :** ఒక సంవత్సరం పాటు సమాజసేవ నిమిత్తం 1 అక్టోబర్,2025 నాటికి 18-29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఆసక్తి గల యువతి యువకులు " నేషనల్ యూత్ వాలంటరీ" లుగా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి బి.ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం చదువుతూ ఉన్నవారు, ఉద్యోగం చేస్తున్న వారు దరఖాస్తు చేయుటకు అనర్హులు. ఇది స్వచ్ఛంద సేవ మాత్రమే. ఉద్యోగం కాదు. ఎంపికైన వాలంటరీలకు నెలకు రూ.5000.లు స్టైఫండ్ చెల్లించబడుతుంది. వీరు యువజన సంఘాల స్థాపన, క్రీడలు, ఆరోగ్యం, అక్షరాస్యత, పారిశుద్ధ్యం, లింగ వివక్ష, ఇతర సామాజికాంశాలపై ప్రజలను చైతన్యపరచి ప్రచారం చేసే కార్యక్రమాలు చేపట్టవలసి ఉంటుంది. కనీసం 10 వ తరగతి విద్యార్హత గలవారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు. అయితే, ఉన్నత విద్యార్హత, కంప్యూటర్ అప్లికేషన్స్, ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ కలిగి ఉండి ఈ-బ్యాంకింగ్, డిజిటల్ వంటి వివిధ మొబైల్ అప్లికేషన్స్ నందు పరిజ్ఞానం కలవారికి, మై భారత్ అనుబంధ యువజన సంఘాల సభ్యులకు,మెంటార్ యూత్ క్లబ్ సభ్యులకు ,మహిళ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్లైన్ పద్ధతిన ద్వారా దరఖాస్తు చేసుకొనవచ్చును. పూర్తి వివరాల కొరకు మై భారత్ ( నెహ్రు యువ కేంద్ర ) కార్యాలయం, బాలాజీ నగర్, రోడ్ నెంబర్ 13, కడప ను సంప్రదించవచ్చును. దరఖాస్తులను ఆన్లైన్ పద్ధతి లో పంపుటకు చివరి తేదీ 15 అక్టోబర్ 2025 దరఖాస్తుల స్వీకరణ, అభ్యర్థుల ఎంపిక మేరా యువ భారత్ ముఖ్య కార్యాలయం ఆదేశాలకు లోబడి నిర్వహించడం జరుగుతుంది. అభ్యర్థులు తప్పనిసరిగా కడప జిల్లా వాసులై ఉండాలి

## సూపర్ జిఎస్టీ..సూపర్ సేవింగ్స్ పై ర్యాలీ



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టీ -సూపర్ సేవింగ్స్ పై ర్యాలీ, సమావేశం జరిగినది. ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్యాశాఖధికారి డాక్టర్ కె. నాగరాజు మాట్లాడుతూ జి. ఎస్.టి. 2.0 సంస్కరణలు పేదలకు మరింత అందుబాటులోకి వైద్య సేవలు, వ్యక్తి గత ఆరోగ్య జీవిత భీమా పాలసీ ప్రీమియం పై 18%నుండి పన్ను పూర్తి గా తగ్గించారు. దీర్ఘకాలిక వ్యాధుల మందులపై, డైగ్నోస్టిక్ టెస్ట్ కిట్స్ పై కూడా పన్ను పూర్తిగా తగ్గించారని, ఈ సమాచారాన్ని ఆరోగ్య సిబ్బంది ప్రజలకు తెలపాలని అన్నారు.ప్రజలకు వ్యక్తి గత ఆరోగ్యభీమా గురించి అవగాహనా కల్పించాలని తెలిపారు. ఈ ర్యాలీ ని జిల్లా వైద్య ఆరోగ్యాశాఖ కార్యాలయం నుండి సంధ్య సర్కిల్ వరకు జరిగింది. ప్రతిజ్ఞ కూడా చేశారు.ఈ రాలీలో అసిస్టెంట్ కమిషనర్ అఫ్ సేల్ టాక్స్ ఆఫీసర్ పద్మావతి , డాక్టర్ శశిభూషనరెడ్డి, డాక్టర్ ఉమామహేశకుమార్, డాక్టర్ రవిబాబు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ వెంకటాచంద్రారెడ్డి, ప్రోగ్రాఆఫీసర్స్, డెమో భారతి, మలేరియా అధికారి మనోరమ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్ 2025కు పుల్లగూర విష్ణువర్ధన్ ఎంపిక



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లి'స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్ 2025'లికు ఖాజీపేట మండలం అప్పనపల్లె గ్రామానికి చెందిన పుల్లగూర విష్ణువర్ధన్ ఎంపికయ్యారు.సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాష్ అండ్ హైజిన్, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో పరిశుభ్రతపై చైతన్యం పెంచినందుకు ఆయనకు ఈ అవార్డు లభించింది.ఈ సందర్భంగా ఎన్జీవో అధ్యక్షుడు విష్ణువర్ధన్ మాట్లాడుతూ, తాను చేపట్టిన సేవా కార్యక్రమాలను ఈ ఏడాది జనవరి 17న మైదుకూరు పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రశంసించారని తెలిపారు.సేవా కార్యక్రమాల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు గాను జిల్లా స్థాయిలో ఉత్తమ స్వచ్ఛ ఎన్జీవో అవార్డుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్, ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, కడప జేసీ అతిధి సింగ్ చేతుల మీదుగా జ్ఞాపిక, సర్టిఫికేట్ అందుకున్నట్లు ఆయన తెలిపారు.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రామాయణ గ్రంధాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లె పంచాయతీ సెంటర్లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ప్రపంచానికి ఆదర్శమన్నారు. అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహం నుండి పట్టణంలోని టిబి రోడ్డు లో వున్న మార్కెట్ యార్డ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముక్తియార్, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, ఈ.వి. సుధాకర్ రెడ్డి, బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, నాయకులు మల్లిఖార్జున, బొర్రా రామాంజనేయులు, రిటైర్డ్ ఎస్సై రామాంజనేయులు, కొత్తపల్లె పంచాయతీ వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, సుంకర వేణు, కొండయ్య, వెంకట రాముడు, వాల్మీకి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా విక్రయాలపై కఠినచర్యలు

### గోడౌన్లలో భద్రత నిబంధనలు తప్పక పాటించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** బాణసంచా గోడౌన్ల నిర్వాహకులు ఫైర్, భద్రతా నిబంధనలు(సేఫ్టీ మెజర్స్) ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ రూమ్ హాలులో దీపావళి పండుగ నేపథ్యంలో బాణ సంచా స్టాళ్ల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు.. తదితర అంశాలపై..జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలసి ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్స్, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి కడప, జమ్మల మడుగు, పులివెందుల, బద్వేల్ డివిజన్‌లలో బాణసంచా దుకాణదారులకు లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు, అన్ని రకాల భద్రత చర్యలను తప్పక పాటిస్తూ.. సంప్రదాయ పండుగను సంతో షంగా నిర్వహించుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. కమ్యూనిటీ ఓపెన్ ఏరియాలలో క్రాకర్స్ వినియోగించేలా చూడాలన్నారు. అలాగే పాఠశాలల్లో పిల్లలకు టపాసుల వినియోగం, భద్రత పై అవగాహన పెంచాలన్నారు. అలాగే ప్రజలందరూ సేఫ్టీ మేజర్స్ పాటించే లా చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్, విద్యుత్ శాఖలు ఎప్పటి కప్పుడు అలర్ట్‌గా ఉండాలన్నారు. అలాగే కమర్షియల్ టాక్స్ అధికా రులు అన్ని డివిజన్లోని ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూ చించారు. మండల అధికారులతో సమావేశం నిర్వహించి భద్రత ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లైసెన్స్ పర్మిషన్లు తదితర అంశాలపై సడన్ విసిట్లు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా ఇల్లీగల్ స్టోరేజ్ పాయింట్లు కనపడితే వెంటనే వాటిని సీజ్ చేసి చర్యలు చేపట్టాల న్నారు. లోకల్ క్రాకర్స్ తయారీ వంటి వాటిపై కఠిన చర్యలు చేపట్టాల న్నారు. అలాగే 102, మెడికల్ క్యాంపులను అందుబాటులో ఉంచాలన్నారు.

**అనుమతి లేకుండా బాణసంచా దుకాణం నిర్వహిస్తే చర్యలు..**

ముఖ్యంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ ఒక్క బాణసంచా దుకాణం నిర్వహించకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘించే షాపులను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే టపాసులు కొనుగోలు చేయాలన్నారు. ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో.. బాణసంచా విక్రయ కేంద్రాలకు పరిమిత సంఖ్యలో అనుమతులు ఇవ్వాలని సంబందిత అధికారులకు సూచించారు. ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా బాణసంచా దుకాణాలు నిర్వహిస్తే.. విక్రయదారులపై కేసులు నమోదు చేయాలని సంబందిత మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. విద్యుత్, అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, చంద్ర మోహన్,సాయి శ్రీ,చెన్నయ్య జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ సాయి ధర్మారావు,అడిషనల్ మున్సిపల్ కమిషనర్ రాకేష్ ,మున్సిపల్ కమిషనర్లు, ఫైర్, రెవెన్యూ, పోలీసు, రెవెన్యూ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆజాద్ నగర్‌లో పారిశుద్ధ్య కార్యక్రమాలకు నాంది

### ఎప్పటికప్పుడు స్పందిస్తున్న యం.పి.డి.ఓ. కుల్లాయి బాబు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం లోని అజాద్ నగర్ లో సమస్యలపైన "ఆజాద్ నగర్‌లో పారిశుధ్ధ్యం మెరుగుపడేనా?" అనే శీర్షికతో సోమవారం ఒక దినపత్రికలో వచ్చిన వార్తను ప్రతిస్పందనగా తీసుకున్న అధికారులు, ఆరోగ్య సిబ్బందితో కలిసి మంగళవారం ఆజాద్ నగర్‌లో పరిశీలన చేపట్టారు. చింతకొమ్మదిన్నె సచివాలయం కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామంలో జె.సి.బి ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఆరోగ్యశాఖ పర్యవేక్షణాధికారి జయరత్నమ్మ నేతృత్వంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించబడింది. ఈ సర్వేలో జ్వరపీడితులు కనిపించకపోవడంతో చిరువ్యాదులకు సంబంధించి వైద్య సేవలు అందించారు. అనంతరం గ్రామ ప్రజలకు వ్యాధుల వ్యాప్తి, నివారణ గురించి అవగాహన కల్పిస్తూ, తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుల్లాయి బాబు పర్యవేక్షించి, సంబంధిత సిబ్బందికి సూచనలు అందించారు.అధికారుల పిలుపు మేరకు ప్రజలు పారిశుద్యంపై అవగాహన కలిగి, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చొరవ చూపించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు బ్రహ్మయ్య, సి. హెచ్.ఓ స్రవంతి, ఏ.ఎన్.ఎం పర్వీన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి సంపూర్ణ అభివృద్ధికి మానసిక ఆరోగ్యం కీలకం



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** విద్యార్థి సంపూర్ణ అభివృద్ధి చెందాలంటే, మంచి విద్యావంతుడిగా ఎదగాలంటే మానసిక ఆరోగ్యం అత్యంత ముఖ్యమని కడప జిల్లా ఏపీసీ నిత్యానంద రాజులు అన్నారు. మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆహారపు అలవాట్లను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో "మానసిక ఆరోగ్యం – ఆహారపు అలవాట్లు" అంశంపై చింతకొమ్మలదిన్నె మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జి.సి.డి.ఓ దార్ల రూతు ఆరోగ్య మేరి ఆధ్వర్యంలో నిర్వహించగా, 8వ మరియు 9వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీసీ నిత్యానంద రాజులు విద్యార్థులతో మానసిక ఆరోగ్యం, ఆహారపు అలవాట్ల ప్రభావం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన కౌన్సిలర్లు డా. శిల్ప, డా. నాగభూషణం మాట్లాడుతూ, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సమతుల్య ఆహారం అవసరమని తెలిపారు. ఫైబర్, యాంటీబయోటిక్స్, విటమిన్స్, ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు మానసిక శాంతిని కలిగించడంలో కీలకపాత్ర వహిస్తాయని వారు వివరించారు. కార్యక్రమంలో ఏఎంవో వీరేంద్ర, ఏఎస్ఓ సంజీవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు గంగాధర్, ఉమామహేశ్వరి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర కల్పించండి

### రైతు సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్



**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని రైతులతో కలిసి రైతు సమస్యలపై ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.చెన్నూరు మండలంలో రైతులు మేజర్ పంట అయినటువంటి వరి సాగుకు అధికంగా మొగ్గు చూపుతారని అటు బోరుబావుల కింద,ఇటు కేసి కెనాల్ కింద ఎక్కువగా వరి సాగు చేయడం జరిగిందని అయితే రైతులకు సరైన గిట్టుబాటు ధర లేక చాలామంది రైతులు ఇబ్బంది పడుతున్నారని, అంతేకాకుండా రైతులు పండించిన ధాన్యానికి తగిన మద్దతు ధర లేక దళారుల చేతిలో రైతులు ఎక్కువగా నష్టపోతున్నట్లు ఆయన ఈ సమస్యలపై కలెక్టర్ కు విన్నవించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి మద్దతు ధర క్వింటాకు 2369 రూపాయలు ఉండగా దళారులు 80 కేజీలు బస్తా ధన్యాన్ని కేవలం 1150 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని దీంతో రైతులు గిట్టుబాటు దరలేక కుదేలవుతున్నారని ఆయన రైతు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.అలాగే రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ చేయాలని అదే విధంగా గతంలో ప్రభుత్వహయాంలో ఖరీఫ్,రబీ సీజన్ల లోని రెండు పంటలకు మద్దతు ధర కల్పించి రైతులు ఆదుకోవడం జరిగిందని ఇప్పుడు కూడా అలాగే ఈ సంవత్సరంలో కూడా రైతులు ఆదుకోవాల్సిందిగా ఆయన కలెక్టర్‌కు విన్నవించుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతులు రామకృష్ణారెడ్డి,గంగాధర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరులో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆటవిక జీవనం నుండి మహర్షిగా మారిన రత్నాకరుడు ,నారద మహర్షి మంత్రోపదేశంతో తపస్సు చేసి వాల్మీకిగా పరివర్తన చెంది ఆది కావ్యం రామాయణం రచించి ధర్మానికి ప్రతిరూపంగా నిలిచిన రఘురాముని ఘన చరిత్ర మానవాళికి అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని మండల వాల్మీకి సేవ సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా దువ్వూరు వాల్మీకి సేవా సంఘం వారు వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,పట్టణ వీదుల్లో శోభాయాత్ర ,మరియు వాల్మీకి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు, అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వాల్మీకి సంఘం వారు పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో హోమాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అగస్త్యేశ్వర ఆలయంలో మంగళవారం ఆశ్వీయుజ పౌర్ణిమ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అమ్మవారికి తెల్లవారు జామున నుండి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, కుంకుమార్చనలు, గోపూజతో ప్రారంభమై చండీ మహా హోమాలు సహాయ కమిషనర్ ఆలయ ఈవో జే.వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో అర్చక స్వాములచే ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా యల్లంపల్లి తిరుమలనాథ స్వామి గరుడ వాహన ఊరేగింపు



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** ఆశ్వయుజ మాస పౌర్ణమి సంద ర్భంగా మంగళవారం యల్లంపల్లి శ్రీ తిరుమలనాథ స్వామి క్షేత్రం నందు గిరి ప్రదక్షిణ జరిగింది.అనంతరం స్వామి వారిని భక్తాదులు గరుడ వాహన ఊరేగించారు. ఈ సందర్భంగా కోలాటం, చెక్క భజన, ఊరేగింపు అంగ రంగా వైభవంగా జరిగింది. అనంతరం భక్తులకు అల్పాహారం వితరణ చేశారు. భక్తదులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు .ఈ కార్యక్రమంలో బండి కుటుంబ సభ్యులు ఆలయ చైర్మన్ హజరత్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో జీఎస్టీ పై అవగాహన సదస్సు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ మరియు కళాశాల విద్య ఆదేశాల మేరకు ఈరోజు కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో "సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్" అనే అంశంపై కామర్స్ మరియు ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వకృత్వపు పోటీని నిర్వహించడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీం బాషా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించి విద్యార్థులకు సలహాలను అందించడం జరిగినది. ఈ వకృత్వ పోటీలో కళాశాలలోని వివిధ విభాగాల నుండి 15 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది. ఈ వక్రత్వపు పోటీలో పాల్గొన్న విద్యార్థులు జిఎస్టి 2.0 నూతన సంస్కరణలు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ విద్యారంగానికి జరిగే లాభం అనే అంశంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం జరిగింది. ఈ వకృత్వ పోటీకి కళాశాలలోని ముగ్గురు అధ్యాపకులు డాక్టర్ షాజియా బేగం, ఉర్దూ అధ్యాపకురాలు, డాక్టర్ కేశవరెడ్డి, ఆంగ్ల అధ్యాపకులు, రాజగోపాల్ కామర్స్ అధ్యాపకులు జూరీ మెంబర్స్‌గా వ్యవహరించడం జరిగినది. ఈ ముగ్గురు న్యాయమూర్తుల ఎంపిక చేసిన ప్రకారం ఎస్ బి బి ఆయేషా, ప్రథమ బహుమతిని, ఎస్ సానియా ద్వితీయ బహుమతిని, టి. దుర్గాదేవి తృతీయ బహుమతిని అందడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తో పాటు అధ్యాపకులు కాజా మొహిద్దీన్, డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ ఎం.గురు మోహన్ రెడ్డి, డాక్టర్ సి.వి.కృష్ణ వేణి, డాక్టర్ షాజియా బేగం, డాక్టర్ కేశవరెడ్డి, రాజగోపాల్, అరుణ, రాధిక, రేణుక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా విస్తృత మాస్ మీడియా అధికారిగా దేవిరెడ్డి భారతి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పిఓడిటిటి విభాగంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్ అధికారిగా పనిచేస్తున్న దేవిరెడ్డి భారతికి రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లా విస్తృత మాస్ మీడియా అధికారిగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమె తన జాయినింగ్ రిపోర్టును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజుకు సమర్పించి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి భారతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తానని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అందిస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. తన పదవికి మరింత న్యాయం చేసేందుకు శక్తి పెంచడం లేకున్నా పనిచేస్తానని వివరించారు.

## ప్రతి చిన్న విషయానికి ఒత్తిడి కాకూడదు

### ప్రతి ఒక్కరూ ఎనిమిది గంటలు నిద్రపోవాలి
### డాక్టర్ యన్. కవిత




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి నుండి వచ్చిన మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ యన్. కవితా ప్రసన్న ప్రతి సంవత్సరము అక్టోబర్ 04 నుండి 10 వ తేదీ వరకు జరిగే ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా మంగళవారం దువ్వూరు ఆసుపత్రి నందు మానసిక ఆరోగ్యము పైన ఆశా డే మీటింగ్ నందు ఆశా కార్యకర్తలకు అవగహన కల్పించారు. ప్రతి చిన్న విషయానికి వత్తిడి కి గురికాకుండా, దురలావాట్లు వున్నవారు మరియు . పిల్లలు చదువు మరియు క్రీడలు, యోగ, ధ్యానంమీద ద్యాస ఉంచాలని, స్కూల్ నుండి ఇంటికి పోయిన తర్వాత టీవి, సెల్ ఫోన్ నందు యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, పబ్జి గేమ్స్ చూడకుండా ఉండాలి అని ప్రతి ఒక్కరూ ఎనిమిది గంటలు నిద్రపోవాలని సూచించారు.

## ఆర్టీసీ డ్రైవర్ను రాయితో కొట్టిన ప్యాసింజర్

### కొట్టిన వ్యక్తి పై కేసు నమోదు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు–ఆళ్లగడ్డ వైపు తిరుగుతున్న ఆర్టీసీ బస్సు ఒక వ్యక్తి రాయితో కొట్టడంతో డ్రైవర్ మొహమ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం ఎపి 21టిఎ 4959 నెంబర్ గల పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు కు డ్రైవర్ గా మహమ్మద్ నడుపుతుండగా బస్సు ఫుల్ గా ఉండగా ఊరు సెంటర్‌కి వచ్చేసరికి కొంతమంది ప్యాసింజర్లు ఎక్కినారు వారిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ఎక్కినారు. వారిలో ఒకఅతను బ్లైండ్ ఉండినాడు బస్సు ఎక్కినప్పటి నుండి బస్సు ఫుల్‌గా ఉండడం వల్ల ఆ నలుగురిలో ఒకరు డ్రైవర్ను అసభ్యంగా మాట్లాడుతు ఉండగా డ్రైవర్ పట్టించుకోకుండా పోవుతుండగా గుడిపాడు వద్దకు వచ్చే సరికి సుమారు 8:30 ఉదయం సమయంలో గుడిపాడు హైవే నందు బస్సు ఆపి డ్రైవర్ కిందికి దిగి ఎందుకు తిడుతున్నావు అని అనగా అతను కిందికి దిగి ఏమి చేస్తావని ఆవేశంతో రాయితో తల మీద కొట్టగా గాయమైనట్లు పోలీసులకు డ్రైవరు తెలియజేశారు. ఈ మేరకు రాయితో కొట్టిన వ్యక్తి కశెట్టి హేమవర్ధన్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే శెట్టి పల్లె రఘురామిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

### రఘురామిరెడ్డిని సన్మానించిన వీరారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డిని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డితో కలసి ఘనంగా సన్మానించిన వైయస్సార్సీపి టియుఎస్ ప్రధాన కార్యదర్శి, చింతకుంట గ్రామ సర్పంచ్ కోగటం వీరారెడ్డి. మంగళవారం మైదుకూరు వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని వీరారెడ్డి వైఎస్ఆర్సిపి టియుఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపిని జిల్లాలో రాష్ట్రంలో బలోపేతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకుంట ఎంపీటీసీ సభ్యులు ఖాదర్బాషా, మండల కోఆప్షన్ సభ్యులు సి. ఖాదర్బాషా, వైసిపి నాయకులు ఎల్. వీరశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల ప్రతికూలికి ఈకేవైసీ తప్పనిసరి

### ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: ముఖచిత్ర హాజరు కొరకు ప్రతి ఉపాధి హామీ శ్రామికులు మీ గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ లను సంప్రదించి ఫోటో వారి మొబైల్ లోని యాప్ ద్వారా తీసుకోవాలని పోరుమామిళ్ల ఎంపీడీఓ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇక నుండి ఉపాధి హామీ పనులు చేయాలి అంటే ప్రతి కూలీ ఈకేవైసీ కచ్చితంగా చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఈకేవైసీ చేసుకొని కూలీలు మీ ఫీల్డ్ అసిస్టెంట్ లను గాని మేట్ల గాని వెంటనే సంప్రదించాలని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు. గత మూడు రోజులుగా ఉపాధి హామీ సిబ్బంది ఈకేవైసీ నీ ప్రతి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ల ద్వారా చేస్తున్నామని, మొత్తం మండలంలో కూలీలు 19345 మంది ఉంటే ప్రస్తుతం 4121 మందికి ఈకేవైసీ పూర్తి చేశామని ఆయన తెలిపారు.

## ఆటో డ్రైవర్ల సేవలో... కూడా అరకొరగానే అమలు చేయడమేమిటి బాబు

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్ల సేవలో కూడా అరకొరగానే అమలు చేయడమేమిటి బాబు అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పేరుతో ఆటోవాలాల పొట్ట కొట్టడంతో పాటు ప్రస్తుతం కేవలం 3 లేదా 4 లక్షల మందికి మాత్రమే 15,000 రూపాయల ఆటో డ్రైవర్ల సేవలో పథకం అమలు చేసిందని విమర్శించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో దాదాపు 8000 ఆటో డ్రైవర్లు వుంటే వివిధ రకాల సాకులతో కేవలం 1562 మందికే అమలు కావడం బాధాకరమన్నారు. ఆటో డ్రైవర్ల కష్టాన్ని గుర్తించి వారికి నిజంగా సహాయం చేసింది కేవలం జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని, ఆయన వాహన మిత్ర పేరుతో గత ప్రభుత్వంలో దాదాపు 13 లక్షల మందికి 10,000 సంవత్సరానికి అందించారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పిన హామీలన్నీ అరకొర గానే అమలు చేశారని, కేవలం ఒక మొలకల చెరువు మద్యం పరిశ్రమ మాత్రమే నిజాయితీగా తెచ్చారని విమర్శించారు. చంద్రబాబు గెలుపుకు పంచ సూత్రాలు వెన్నుపోటు, పొత్తు, కులం, అబద్ధాలు, ఎల్లో మీడియా అని విమర్శించారు. జగన్ లా నిజాయితీగా హామీలు అమలు చేయాలని సూచించారు. ఆటో డ్రైవర్ల కు సంవత్సరానికి కాకుండా నెలకు రూ.15,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, బలిమిడి విజయలక్ష్మి, నాయకులు రవి, గజ్జల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులోని ప్రతిభను వెలికి తీసేందుకు వ్యాసరచన పోటీలు




**పులివెందుల, మేజర్‌న్యూస్:** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు విభాగాలకు సంబంధించి వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందని హెడ్మాస్టర్ రవిచంద్ర పేర్కొన్నారు. పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిఎస్టి పై అవగాహన కలిపిస్తూ వ్యాసరచన పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతిగా 9వ తరగతి చదువుతున్న విద్యార్థినికి మెమోటోను, ద్వితీయ బహుమతిగా ఎనిమిదవ తరగతి క్లాస్ విద్యార్థి గ్రీష్మ వర్ధన్ అందుకున్నారు. ఇలాంటి వ్యాసరచన పోటీలపై విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ని కలిసిన ఆర్‌పిఐ నేతలు




**కడప – మేజర్‌న్యూస్:** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్‌పీఐ) జాతీయ అధ్యక్షులు, కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అథవాలే ను కడప జిల్లా ఆర్‌పిఐ అధ్యక్షులు ఎట్టి కిరణ్ కుమార్, ఆ పార్టీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడ లో జరిగిన ఓ కార్యక్రమం లో మంత్రి అథవాలే ను కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి మంత్రి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మందపల్లి రాజేంద్రప్రసాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ దేవరపల్లి సునీల్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు గంగనపల్లి నరసింహులు మరియు మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం తీట్ల చిట్టిబాబు పాల్గొన్నారు.

# వల్లూరులో ఉచిత మెడికల్ క్యాంప్

**110 మందికి ఉచిత రక్తపరీక్షలు**

**ముత్తూట్ ఫౌండేషన్, సుశీల్ సేవా కార్యక్రమం**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గణేష్‌పురం బస్టాండ్ సమీపంలోని ఖాళీ స్థలంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచే దిశగా, సామాజిక బాధ్యతగా ముత్తూట్ ఎం. జార్జ్ ఫౌండేషన్ (హైదరాబాద్) సంస్థతో కలిసి సుశీల్ ఫౌండేషన్ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసింది, ఈ శిబిరంలో కిడ్నీ వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు, లివర్ వ్యాధులు, షుగర్, బీపీ వంటి ఆరోగ్య సమస్యలపై ఉచితంగా పరీక్షలు నిర్వహించారు, శిబిరానికి హాజరైన 110 మందికి ఉచిత రక్త పరీక్షలు చేసి రిపోర్టులు అందించారు, ప్రజలు సాధారణంగా బయట ఈ పరీక్షలకు వెళ్తే భారీ ఖర్చు అవుతుంది, అయితే, ఈ క్యాంప్‌లో పూర్తిగా ఉచితంగా టెస్టులు జరగడం వల్ల, స్థానిక ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు, సుశీల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుశీల్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్యం కొరకే ఈ కార్యక్రమం నిర్వహించామని, మేము భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య సంబంధిత సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం అని చెప్పారు, ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకునేలా ఈ క్యాంప్ సహాయపడిందని పలువురు లబ్ధిదారులు అభిప్రాయపడ్డారు..

# సనాతన ధర్మం, భగవద్గీత ప్రచారంలో ఇస్కాన్



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు ఇస్కాన్ వారి సంకీర్తన రథంతో సనాతన ధర్మం, భగవద్గీత, భాగవతం గురించి వివరిస్తూ పులివెందుల పట్టణంలో మంగళవారం సంకీర్తన చేశారు. హరే రామ హరే కృష్ణ, కృష్ణ హరే హరే సంకీర్తనలతో భగవద్గీత పుస్తకాలను ప్రవచకులు పట్టుకుని పురవీధులలో తిరిగారు. ప్రత్యేక రథంతో పట్టణంలోని ముద్దనూరు రోడ్డు, గాడిచర్ల వారి వీధి, గుంత బజార్, మెయిన్ బజార్ మీదుగా నగర సంకీర్తన చేశారు. మూడు రోజులపాటు పులివెందులలో నగర సంకీర్తన చేసి అనంతపురం జిల్లాకు వెళ్లనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సనాతన ధర్మం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరిలో శ్రీకృష్ణుడి లీలలను, ధర్మ ప్రచారాన్ని వివరిస్తూ ఈ సంకీర్తన కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# స్వయంభు సిద్ధమలేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా అభిషేకం, ప్రత్యేక పూజలు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వల చెరువు దారిలోని పురాతన స్వయంభు సిద్ధమలేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి రోజున భక్తిశ్రద్ధలతో అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. జమాల్ పల్లి యస్. టి. పి. సి.ఎదురుగా ఉన్న పాత ఊరు గురుగుంపు సుగాలి తాండ నుండి సుమారు 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ దేవస్థానానికి భక్తులు కాలినడకన నడుచుకుంటూ చేరుకున్నారు. అత్యంత పవిత్రమైన పౌర్ణమి రోజున, స్వామి వారికి పంచామృత అభిషేకం నిర్వహించబడింది. అనంతరం ప్రత్యేక అలంకార పూజలు జరిగాయి. నిత్యం శాంతియుత వాతావరణాన్ని కలిగిన ఈ ఆలయం స్వయంభుగా ప్రతిష్ఠితమైన సిద్ధమలేశ్వర స్వామివారి దేవస్థానంగా ప్రసిద్ధి చెందింది. శ్రద్ధాభక్తులతో కూడిన భక్తజనం, తమ కోరికల నెరవేర్పు కోసం ఈ ఆలయానికి తరలివచ్చారు.

# సర్వోన్నత న్యాయమూర్తిని అవమానించడం దేశ న్యాయవ్యవస్థను అవమానించినట్టే

**ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై బూటు విసిరిన రాకేష్ కిషోర్ పై తక్షణమే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానంలోని ఈ దుర్మార్గక చర్య అత్యంత అవమానకరంగా ఉందని, అది సకల ప్రజల న్యాయవ్యవస్థపై అవగాహనను కలిగిస్తోందని ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆవరణలో ముఖ్య న్యాయ అధికారికి రక్షణ లేక పోయిన సంఘటన దేశం మొత్తానికే సంకేతంగా నిలవొచ్చు. ఈ ఘటన దళితుల వర్గం, ఇతర బలహీన వర్గాల పట్ల ఉన్న అసమానత్వ సమస్యలను మరింత తీవ్రం చేయొచ్చని, రాజ్యాంగంలో కోరిన సమానత్వం అంబేద్కర్ సిద్ధాంతం సరిగ్గా అమలు కావాల్సిన అవసరం ఉన్నట్లు ఆయన హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది అని ఇర్ఫాన్ భాష చెప్పారు. అంతేకాక, సామాజిక భద్రత, కులంతో మతంతో సంబంధించి జరిగే ఇలాంటి దురదృష్టకర సంఘటనలకు అవకాశం ఇవ్వవద్దని, నిర్లక్ష్యానికి వీలు ఇవ్వకూడదని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు వర్గ సమస్యలపై న్యాయవాదులు, పౌర సంఘాలు, ప్రజాసంఘాలు సంకల్పంగా ముందుకు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాకేష్ కిషోర్‌ను చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎస్ఎస్‌జిఫ్ స్కూల్ గేమ్స్ డివిజనల్ స్థాయికి ఎంపిక



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు బాయ్స్ హై స్కూల్ నందు మంగళవారం ఎస్. ఎస్.జి.ఎఫ్ సెలెక్షన్స్ కమ్ టోర్నమెంట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎంఈఓ 1ప్రేమ్ సాగర్ బాయ్స్ హైస్కూల్ హెచ్ఎంరమణయ్య మరియు వ్యాయమ ఉపాధ్యాయులు రవిచంద్రుడు, రవికుమార్, రమాదేవి, గీత పాల్గొని అండర్ 14,17 గర్ల్స్ మరియు బాయ్స్ విభాగంలో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, అథ్లెటిక్స్ గేమ్స్ నిర్వహించడం జరిగింది వీరందరిని డివిజనల్ స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు.

# రసరమ్యమైన రామాయణాన్ని అందించిన ఆదికవి 'వాల్మీకి'

**డా.చింతకుంట శివారెడ్డి**




**పెండ్లిమర్రి, వైవియు. మేజర్‌న్యూస్:** నవరసాలతో కూడిన రమ్యమైన రామాయణాన్ని అందించిన ఆదికవి వాల్మీకి మహర్షి అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం మంగళవారం బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో వాల్మీకి మహర్షి జయంతి ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముందుగా పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలిసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఆ తర్వాత డా.చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ రత్నాకరుడనే దారి దొంగగా ఉంటూ జీవనం చేస్తూ మహర్షిగా ఎదిగిన వాల్మీకి జీవితం నేటి యువతకు ఆదర్శమన్నారు. రామాయణంలోని రాముని పాత్ర పితృవాక్యపరిపాలనాదక్షతను, ఏకపత్నీవ్రత లక్షణాలను, సీత పాత్ర బాధల్లో భర్తకు తోడుగా భార్య నడవాలన్న సందేశాన్ని, ఆంజనేయుని పాత్ర గురుభక్తిని, దైవభక్తిని, లక్ష్మణుని పాత్ర అన్నదమ్ముల అనుబంధాన్ని తెలియజేస్తాయన్నారు. రామాయణంలో అన్ని పాత్రలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది అద్భుతమైన ఇతిహాసాన్ని అందించిన ఘనత వాల్మీకికే దక్కిందన్నారు. గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేష్‌రావు మాట్లాడుతూ ఒక కిరాతకుడిగా ఉండి తనను తాను తీర్చిదిద్దుకొని మహర్షిగా మారి 24 వేల శ్లోకాలతో రామాయణాన్ని రచించిన వాల్మీకి తరువాత వచ్చిన ఎంతోమంది కవులకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది, మల్లేష్, శ్రీను, ప్రశాంత్ సాగర్, చంద్ర, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రంగసముద్రం పంచాయతీకి 3 అవార్డులు

**జిల్లా ఉత్తమ స్వచ్ఛ పంచాయతీ**




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర అవార్డు 2025 జిల్లా అవార్డు కార్యక్రమంలో పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీకి 3 అవార్డులు రావడం జరిగింది. జిల్లా ఉత్తమ స్వచ్ఛ పంచాయతీగా రంగసముద్రం పంచాయతీ తరఫున సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, జిల్లా ఉత్తమ హరిత రాయబారిగా మణిరత్నం, జిల్లా ఉత్తమ స్వచ్ఛ అంగన్వాడి కేంద్రం విజయ జ్యోతి కి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ప్రభుత్వ విప్ జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి , జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ల చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 16 కేటగిరీలలో 48 మందికి ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని, అందులో రంగసముద్రం పంచాయతీకి మూడు అవార్డులు రావడం గర్వకారణం అని, రంగసముద్రం పంచాయతీకి స్వచ్ఛ రంగసముద్రం అవార్డు రావడానికి పంచాయతీ కార్యదర్శులు రాజీవ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, భాస్కర్ బాబు, రాజేశ్వరి గతంలో పనిచేసిన యి ఓ పి ఆర్ డి రమణారెడ్డి ల అంకితభావంతో పాటు, పారిశుద్ధ్య కార్మికుల కష్టం ఎంతో ఉందని ఈ అవార్డును వారికి అంకితమిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అవార్డు బాధ్యతతో ఇంకా రంగసముద్రం పంచాయతీని స్వచ్ఛత గా ఉంచడానికి అహర్నిశలు ప్రయత్నం చేస్తానని ప్రజలు ఇంకా బాగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలక్ష్మి యువ నాయకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడిని ఖండించండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్**



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ పై రాకేష్ కిషోర్ అనే న్యాయవాది కోర్టులో అందరి సమక్షంలో బూటు తో దాడి చేయటాన్ని ప్రజాస్వామిక వాదులు మానవతా వాదులందరు ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ తెలిపారు. మంగళవారం బ్రహ్మంగారిమఠం లోని అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం ఎమ్మార్పీఎస్ల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఖండిస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సుప్రీం కోర్టులో జరిగిన సంఘటన అత్యంత దురదృష్టకరమైనది ఇటువంటి సంఘటనలు జరగకుండా పాలకులు చూడాలని ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగానికి లోబడిన వారు ఎవరు ఇటువంటి సంఘటనలను సహించరని వారు తెలిపారు. మనువాదులు దాడుల ద్వారా భయాందోళనలు సృష్టించడం ద్వారా నోరు మూయించాలనుకోవడం సరైన చర్య కాదని వారన్నారు. దాడికి పాల్పడిన కిషోర్ సనాతనం పేరుతో దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని ఏ ధర్మం కూడా ఇటువంటి దురాగతాలను ప్రోత్సహించదని, చేయమని చెప్పదని, సనాతనం ముసుగుతో జరిగిన దాడిని దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని వారన్నారు. దాడి జరిగిన తర్వాత కూడా న్యాయమూర్తి గారు హుందాగా వ్యవహరించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు. గవాయ్ గారు ఎస్సీ వర్గీకరణ అనుకూల తీర్పులో ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనంలో అప్పటి న్యాయమూర్తుల్లో ఒకరిని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చంద్రాయుడు, నారాయణ, చెన్నయ్య, ఆది జాంబవ అరుంధతి అన్నదాన సత్రం చైర్మన్ చలపతి సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి గురయ్య, రెబ్బ నరసింహులు, సిపిఎం నాయకులు మునయ్య గురయ్య, విద్యార్థి సంఘం నాయకులు అరవింద్, ప్రదీప్, గురయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి- అతివేగం తగ్గించండి

**మీ గమ్యం ఆనందం కావాలి అంతం కారాదు**
**ట్రాఫిక్ సిఐ హాజీవలి**




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించండి అతివేగాన్ని తగ్గించండి అని, మీ గమ్యం ఆనందం కావాలి అంతం కారాదని, మీ మీ కుటుంబాలకు మీరు ఎంతో అవస రమని పులివెందుల ట్రాఫిక్ సిఐ హాజీవలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణ సమయాలలో నిర్లక్ష్యం చేస్తే ఆ తేడా చాలా పెద్దగా ఉంటుందని, అది జీవితానికి ముప్పుగా ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణానికి పలు సూత్రాలు పాటించడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చునని తెలుపుతూ, ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని, మితిమీరిన వేగం ప్రాణాంతకమని, హెల్మెట్ సీట్ బెల్ట్ వంటి వాటిని నిర్లక్ష్యం చేయవద్దని, ఎదురుగా వెళుతున వాహనం నుండి దూరం పాటించాలని, డ్రైవింగ్ సమయాలలో ఫోన్ మాట్లాడరాదని, రోడ్లు దాటే పాదచారుల పట్ల మానవతా దృక్పథంతో ఉండాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, నిర్లక్ష్యపు డ్రైవింగ్ మీకే కాదు ఎదుటి ప్రాణానికి కూడా ప్రమాదం సంభవించునని, ప్రతి ప్రయాణం సాఫీగా సాగాలని, ప్రతి గమ్యం ఆనందం కావాలని వాహనదారులకు సూచనలు సలహాలు అందించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఫేస్ వాష్ : ఏఎస్ఐ



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కడప కర్నూలు జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వాహన దారులకు చెన్నూరు వద్ద మంగళవారం వేకువజామున 'ఫేస్ వాష్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఏఎస్ఐ శంకర్‌నాయక్ తెలిపారు. ఏఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు దూర ప్రాంతాల నుంచి వాహనాలు నడుపుతూ అలసిపోయి నిద్రమత్తులోకి జారుకునే డ్రైవర్లకు చల్లటి నీటితో ముఖం కడిగించి,టీ తాగించి జాగ్రత్తలు చెప్పి పంపించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ శంకర్ నాయక్ మాట్లాడుతూ డ్రైవర్లు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. వాహనాలను పరిమితికి మించి వేగంగా నడపరాదన్నారు. వాహనదారులందరూ విధిగా ఆర్‌సి,డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్,సర్టిఫికెట్లు కలిగి ఉండాలన్నారు. నిద్రమత్తుతో వాహనాలు నడిపి మీతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని హెచ్చరించారు.నిద్ర వస్తే వాహనం ఆపి విశ్రాంతి తీసుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా ఉండాలంటే భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ ముందస్తు చర్యలు తీసు కుంటున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,వాహన చోదకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులకు ప్రణాళిక



**అట్లూరు, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2026 -27 సంవత్సరానికి సంబంధించి పనుల ప్రతిపాదనకు ప్రణాళిక తయారీపై మంగళవారం వేమలూరులో అట్లూరు మండల ఎపీవో జయ చంద్రబాబు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రైతులకు ఉపయోగపడే పనులు పై దృష్టి సారిస్తోందని స్థానికంగా గ్రామాలలో రైతులకు ఏ ఏ పనుల అవసరమో అవి ఉపాధి హామీ పథకం ద్వారా చేయడానికి ప్రభుత్వం త్వరలో ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి అడిగిన వారందరికీ ఉపాధి హామీ పథకం కింద పని కల్పించడం జరుగుతుందని మొక్కలు నాటడం ఫీడర్స్ కెనాల్ నిర్మాణం, చెక్ డామ్ లు, చెరువులలో పూడికలు తీయడం, పండ్ల తోటల పెంపకం తదితర ఉపాధి పనులపై గ్రామ ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల ఏపీవో జయచంద్రబాబు, టిఏ సుధాకర్, వేమలూరు ఫీల్డ్ అసిస్టెంట్ రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

## చింతల జూటూరులో "మేలుకొలుపు నాటిక కార్యక్రమం" నిర్వహణ



**వేముల మేజర్‌న్యూస్ :** మన జీవితం సక్రమమైన పద్ధతిలో జీవిస్తే వందేళ్ల జీవితం ఉంటుందన్న విషయాన్ని మండల వ్యాప్తంగా జీవనం సాగించే ప్రతి వ్యక్తి కూడా ఒకసారి ఆలోచన చేసుకోవాలని జీవించాలని వేముల మండల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథన్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి వేముల మండల పరిధిలోని స్థానిక చింతల జూటూరు గ్రామంలో "మేలుకొలుపు నాటిక కార్యక్రమం" ను వారు చేపట్టారు. అందులో భాగంగా ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...దేశ అభివృద్ధికి పల్లె గ్రామాలు పట్టుకొమ్మలాంటివని అలాంటి గ్రామాలలో కక్షలు వీడి ప్రశాంత జీవనం కొనసాగించినప్పుడే జీవితానికి ఒక అర్థం ఉంటుందని అన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన పెంచుకోవాలని అనవసరంగా గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్లు చేసి ఓటిపి చెప్పండి అంటూనే ఓటీపీలు చెప్పొద్దని డిజిటల్ అరెస్ట్ అంటూ మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.యువత కూడా బెట్టింగ్,ఆన్లైన్ పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రస్తుత కాలంలో యువత ఆన్లైన్ బెట్టింగ్,జూదం వంటి వ్యసనాలకు లోనై ఉన్న ఆస్తులను,అప్పులను పోగొట్టుకోవడమే కాకుండా సమాజంలో పరువు కూడా పోగొట్టుకోవడం తద్వారా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కావున ప్రతి ఒక్కరూ చదువుకున్న చదువుకు విలువ ఇస్తూ సమాజంలో ఉన్నత స్థాయికి వెళ్లాలని అలా కాకుండా సైబర్ మోసాలకు ఆన్లైన్ బెట్టింగ్ జూదం వంటి వాటికీ బానిస కాకుండా జాగ్రత్త ఉండాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.అనంతరం సమాజంలో జరుగుతున్న పరిణామాలను మేల్కొలుపు నాటిక ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

## శ్రీరామచంద్రమూర్తి ఘనచరితను మానవాళికి అందించిన మహనీయుడు వాల్మీకి

**విశిష్ట అతిథిగా పాల్గొన్న మఠాధిపతి శ్రీ విరజానంద స్వామి**




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** రామాయణం రచించిన ధర్మానికి ప్రతిరూపంగా నిలిచిన శ్రీరామచంద్రమూర్తి ఘన చరిత్రను మానవాళికి అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని అచలానంద ఆశ్రమ మఠాధిపతి శ్రీ విరజానంద స్వామి పేర్కొన్నారు. బ్రహ్మంగారిమఠం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం దగ్గర ఉన్న రామాలయం వద్ద ఏర్పాటుచేసిన శ్రీ వాల్మీకి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతి , వాల్మీకి సంఘం నాయకులతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం శోభాయాత్ర పాల్గొని అనంతరం రామాలయం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఆదర్శప్రాయుడైన శ్రీ రామచంద్ర మూర్తి యొక్క జీవిత చరిత్రను ప్రపంచ మానవాళికి అందించిన మహనీయులు వాల్మీకి మహర్షి అని వారు ఆదర్శ కవులుగా ఎంతోమంది కవులకు మార్గదర్శకులుగా నిలిచారని ఆయన కొనియాడారు. అనంతరం ఈ కార్యక్రమం విశ్రాంతి అధ్యాపకులు చెన్నారెడ్డి, నారాయణస్వామి ,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు, బ్రహ్మంగారి మఠం వాల్మీకి సేవా సమితి సభ్యులు. భక్తులు, స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. ఈ శోభాయాత్రలో కోలాటం నిర్వహించారు.

## భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణం

**ఎమ్మెల్యే వరదకు ఆహ్వానం**



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** త్రేతా యుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీ సంజీవరాయ స్వామి ఆలయ పునఃనిర్మాణంలో ద్వారబంధనం రాయి ఏర్పాటు కార్యక్రమానికి ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డిని ఆహ్వానించారు ఇప్పటికే ఆలయ పునః నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి ఆలయ నిర్మాణ పనులు ద్వారా బంధనం వరకు చేరుకున్నాయి ఈనెల 11న తేదీ శనివారం ద్వార బంధాలపై పైకప్పు రాయి ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని నిర్ణయించారు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి మాజీ ఆలయ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి సుంకు గారి నరసింహారెడ్డి లు ఆహ్వానం పలికారు అలాగే శ్రీ చెన్నకేశవ సంజీవరాయస్వామి ఆలయ పునఃనిర్మాణాలలో భక్తులు భాగస్వామ్యం కావాలని సిజిఎఫ్ కాంట్రిబ్యూషన్ కు దాతలు విరాళాలు అందించాలని ముద్రించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చేతుల మీదుగాఆవిష్కరించారురూ20 వేలు ఆపై విరాళాలు అందించే భక్తుల పేర్లనుశిలాఫలకాలపై ముద్రించడం జరుగుతుందని తెలిపారు భక్తులు ఇచ్చే విరాళాలను దేవస్థానం ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు

## ఏపీ అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం 13గంటల పని దినాలు పెంచడం దుర్మార్గం

**సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు**




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహము ఎదురుగా సిఐటియు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో 8 గంటల పని దినాలను 13 గంటల పని దినాలుగా మారుస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడంపై ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాద్ మాట్లాడుతూ ఏపీ కూటమిప్రభుత్వము ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 139 సంవత్సరాలు క్రితం కార్మికులు రెండు లక్షల మంది ప్రాణత్యాగం చేసి ఎనిమిది గంటల పని దినాలు సాధించుకుని వస్తే ఎనిమిది గంటల పని దినాలను కూటమి ప్రభుత్వం కుంగలోదొక్కేసి కార్మికులను ఉక్కుపాదముతో అంచివేస్తూ అసెంబ్లీలో 13 గంటలు పనిదినాలు పెంచడం ఇది చాలా చాలా దుర్మార్గమన్నారు. కార్మికులైన 'మా నిరసనలు ధ్వనించకుండా మీరు మా గొంతులు నులిమేస్తున్నారు అనీ, కానీ మా శ్రామిక వర్గం మౌనం అంతకు మించిన శక్తిగా మారి, మిమ్మల్ని ఎదిరించే రోజు తప్పక వస్తుంది'వారన్నారు. ఈ కార్యక్రమంలో గౌసియా బేగం, రవి రాజు , ఓబులయ్య ఓబులమ్మ బీబీ ఓబులమ్మ లచ్చమ్మ కార్మికులు పాల్గొన్నారు.